

మా ఆదివాసీ దేవుళ్ల జోలికొస్తే ఊరుకునేది లేదు: మంత్రి సీతక్క హెచ్చరిక

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



పవన్ కల్యాణ్‌ను కలిసిన యూఎస్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్

సంపుటి : 03 సంచిక : 303 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, బుధవారం 17-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

### అత్యాధునిక సౌకర్యాలతో

## పీఏసీలను తీర్చిదిద్దుతాం



- ❖తిరుమలలో అత్యాధునిక సౌకర్యాలతో పీఏసీలను తీర్చిదిద్దుతామని టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు అన్నారు. తిరుమలలోని పీఏసీలలో ఆకస్మిక తనిఖీలను ఆయన నిర్వహించారు.
- ❖సామాన్య భక్తులు ఉచితంగా వసతి పొందే పీఏసీలలోని వసతులను తనిఖీ చేశారు.

తిరుమలలో అత్యాధునిక సౌకర్యాలతో పీఏసీలను తీర్చిదిద్దుతామని టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు అన్నారు. తిరుమలలోని పీఏసీలలో ఆకస్మిక తనిఖీలను ఆయన నిర్వహించారు. మిగతా 2లో

భోగాపురం వద్ద జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు

ఏపీ అభివృద్ధికి మిస్సైల్స్, జీపీఎస్‌గా పనిచేస్తున్నాం

ప్రపంచ ఏవియేషన్ వర్క్ ఫోర్స్‌లో 25% తెలుగువారే ఉండాలన్నదే లక్ష్యం

ఉచితంగా 136 ఎకరాలు అందించిన మాన్సాస్ ట్రస్ట్

ఆంధ్రప్రదేశ్‌లో ఒక చారిత్రక ఘట్టానికి అంకురార్పణ జరిగిందని, భోగాపురం సమీపంలో ఏర్పాటు కానున్న జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రపంచానికే ఆదర్శంగా నిలవనుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు.

ప్రపంచ సివిల్ ఏవియేషన్ రంగంలోని వర్క్ ఫోర్స్‌లో 25 శాతం తెలుగువారు ఉండాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.

విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో, మాన్సాస్ ట్రస్ట్ సహకారంతో జీఎంఆర్ సంస్థ ఏర్పాటు చేయనున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన అవగాహన ఒప్పందం (ఎంవోయూ) మంత్రి లోకేశ్ సమక్షంలో జరిగింది.


### వీలైనంత తొందరగా

# సమస్యలను పరిష్కరిస్తాం

**18 నెలలుగా ఏపీలో మ్యాజిక్ జరుగుతోంది**

**ఆ రహస్యం ఏంటని సీఎంలు అడుగుతున్నారు**

**విజన్ ఉన్న నేతలను విజన్ లేనివారు ఎగతాళి చేస్తారు**



"శంషాబాద్ విమానాశ్రయానికి 5 వేల ఎకరాలు అవసరమా అని ఆనాడు కొందరు ఎగతాళి చేశారు. కానీ చంద్రబాబు గారి దూరదృష్టి వల్లే నేడు హైదరాబాద్‌కు రెండో విమానాశ్రయం అవసరం లేకుండా పోయింది.

కుటుంబంలో పుట్టి, పదో తరగతి ఫెయిల్ అయినా పట్టుదలతో ప్రపంచ స్థాయి పారిశ్రామికవేత్తగా ఎదిగిన ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో ఒక చారిత్రక ఘట్టానికి అంకురార్పణ జరిగిందని, భోగాపురం సమీపంలో ఏర్పాటు కానున్న జీఎంఆర్ మాన్సాస్

జీఎంఆర్ సంస్థల అధినేతను 'ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ'గా అభివర్ణించిన లోకేశ్, ఓ మధ్యతరగతి మిగతా 2లో

### మాపై కేసులు.. అప్పులు.. తండ్రీకొడుకుల

## గొప్పలు ఇవే మిగిలాయి'



- ▶▶కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఏ వర్గానికి మంచి జరగలేదని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత గుడివాడ అమర్నాథ్ మరోసారి ధ్వజమెత్తారు.
- ▶▶ఐటీ కంపెనీల ముసుగులో ప్రజల ఆస్తులను ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు
- ▶▶తమ కేసులు బనాయించడం, అప్పులు చేయడం, తండ్రీ కొడుకులు గొప్పలు చెప్పుకోవడం ఇవే మిగిలాయని ఎద్దేవా చేశారు. మిగతా 2లో

### శబరిమలకు పోటెత్తిన భక్తులు.. 25 లక్షలు దాటిన యాత్రికుల సంఖ్య



ఈ మండల యాత్రా సీజన్‌లో 25 లక్షలు దాటిన శబరిమల యాత్రికుల సంఖ్య

గతేడాది ఇదే సమయానికి 21 లక్షల మంది భక్తుల దర్శనం

శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. ప్రస్తుత మండల యాత్రా సీజన్‌లో స్వామివారిని దర్శించుకున్న యాత్రికుల సంఖ్య ఇప్పటికే 25 లక్షలు దాటింది. మిగతా 2లో

### నాటో సభ్యత్వ ఆశలు వదులుకునేందుకు జెలెన్‌స్కీ సుముఖత

పశ్చిమ దేశాల నుంచి భద్రతా హామీలు కోరుతున్న ఉక్రెయిన్

దేశ భూభాగాన్ని వదులుకోవాలన్న అమెరికా ప్రతిపాదనకు నిరాకరణ

ట్రంప్ ప్రతినిధులతో ఉక్రెయిన్ అధ్యక్షుడి కీలక చర్చలు





రష్యాతో యుద్ధాన్ని ముగించే దిశగా ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ ఒక కీలక ప్రతిపాదన చేశారు. పశ్చిమ దేశాలు తమకు స్పష్టమైన భద్రతా హామీలు ఇస్తే, మిగతా 2లో

## థాయ్‌ల్యాండ్ పార్లమెంట్ రద్దు

థాయ్‌లాండ్ పార్లమెంటు రద్దయింది. వచ్చే ఏడాది ప్రారంభంలో ఎన్నికలు, కాంబోడియాతో ఘర్షణల నేపథ్యంలో ఆ దేశ ప్రధాని అనుతిన్ చార్న్‌విరాకుల్ పార్లమెంటును రద్దు చేశారు.



బ్యాంకాక్: థాయ్‌లాండ్ పార్లమెంటు శుక్రవారం రద్దయింది. వచ్చే ఏడాది ప్రారంభంలో ఎన్నికలు, కాంబోడియాతో ఘర్షణల నేపథ్యంలో ఆ దేశ ప్రధాని అనుతిన్ చార్న్‌విరాకుల్ మిగతా 2లో

### కాంగ్రెస్ ర్యాలీలో ప్రధాని మోడీపై

## బెదిరింపు నినాదాలు



- ❄ప్రజల జీవితాలతో కాంగ్రెస్ రాజకీయ ఫుట్‌బాల్
- ❄ఇది రాహుల్‌కు కనిపించడం లేదు: బండి సంజయ్
- ❄కాంగ్రెస్ ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోడీపై బెదిరింపుల నినాదాలు చేశారని కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు

కాంగ్రెస్ ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోడీపై బెదిరింపుల నినాదాలు చేశారని కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోమవారం ఆయన ట్వీట్ చేశారు. దేశ భద్రత, గౌరవం, అభివృద్ధి కోసం ప్రధాని మోడీ రాత్రింబవళ్లు కష్టపడుతుంటే.. మిగతా 2లో

రాహుల్ వల్లే రాజ్యాంగం, రిజర్వేషన్లు ఇంకా ఉన్నాయని వ్యాఖ్య

ఆయనకు అందరూ అండగా నిలవాలంటూ పిలుపు

ఢిల్లీలో తన నివాసంలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు.

తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను సోనియా గాంధీకి సీఎం అందజేశారు

తెలంగాణలో డిసెంబర్ 8,9 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 వివరాలను సోనియా గాంధీకి ఆయన తెలిపారు.

ప్రజా పాలనలో రెండేళ్లుగా అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, భవిష్యత్ ప్రణాళికలను సోనియా గాంధీకి సీఎం వివరించారు.

తెలంగాణలో ప్రజా ప్రభుత్వ పనితీరు, రాష్ట్ర అభివృద్ధి విషయంలో సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టిని సోనియా గాంధీ అభినందించారు.

'ఓట్ చోరీ (ఓట్ల దొంగతనం) అనే అంశం ఒక్క కాంగ్రెస్ పార్టీ సమస్యే కాదు.. ఇది మొత్తం దేశం సమస్య..'అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

### ఓట్లే కాదు.. అన్నీ

# లాగేసుకుంటారు!

**సీఎం రేవంత్‌ని అభినందించిన సోనియా గాంధీ.. ఢిల్లీలో సమావేశం**


**ఓట్ల చోరీ ఒక్క కాంగ్రెస్ సమస్యే కాదు.. దేశ సమస్య**

**తొలుత ఓట్లు తర్వాత ఆధార్, భూమి, ఆస్తులు కూడా..**

**'ఓట్ చోర్-గద్దీ ఛోడ్' సభలో సీఎం రేవంత్**

ఢిల్లీలో తన నివాసంలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను సోనియా గాంధీకి మిగతా 2లో

'దేశ ప్రజల రాజ్యాంగ హక్కు కోసం చేస్తున్న యుద్ధంలో రాహుల్‌ను దేశ ప్రజలు గెలిపించాలి. లేదంటే ఓటు హక్కును లాక్కుంటారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో ముందుగా ఓటరు లిస్టు నుంచి పేరు తొలగిస్తారు. ఆ తర్వాత ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, భూమి, ఆస్తులు కూడా లాక్కుంటారు.



### చెరువు చుట్టూ ఆహ్లాదకరంగా ఉండే విధంగా అభివృద్ధి పనులు పూర్తి చేయండి



- ⌘పెద్ద చెరువు చుట్టూ ఆహ్లాదకరంగా ఉండే విధంగా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు.
- ⌘మీర్ పేట్ సర్కిల్ లో ఉన్న పెద్ద చెరువు ను డిప్యూటీ కమిషనర్ నాగమణి, సంబంధిత అధికారులతో కలిసి చెరువు వద్ద అభివృద్ధి పనులకు సంబంధించి పలు సలహాలు సూచనలు చేశారు.

పెద్ద చెరువు చుట్టూ ఆహ్లాదకరంగా ఉండే విధంగా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. మీర్ పేట్ సర్కిల్ లో ఉన్న పెద్ద చెరువు ను డిప్యూటీ కమిషనర్ నాగమణి, సంబంధిత అధికారులతో కలిసి మిగతా 2లో

### ప్రధాని మోడీ అభినవ గాడ్సే,

# నాథూరామ్‌కి వారసుడు.

**గాంధీ పేరును చెరిపేయడం మరో హత్యే**

'రామ్-జీ' పేరుతో పథకాన్ని ఆర్ఎస్ఎస్ స్కీమ్‌గా మారుస్తున్నారని షర్మిల ఫైర్

ఈ కుట్రను దేశమంతా తిప్పికొట్టాలని పిలుపు

మోదీ ఒక అభినవ గాడ్సే అని విమర్శ

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ప్రధాని నరేంద్ర మోదీపై సంచలన వ్యాఖ్యలు చేశారు.





ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ప్రధాని నరేంద్ర మోదీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ పథకం పేరు మార్చాలని కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ, మోదీని 'అభినవ గాడ్సే' అని, మిగతా 2లో

### విజయ్ దివస్: యుద్ధ వీరులకు ప్రధాని మోదీ నివాళులు



ప్రధాని నరేంద్ర మోదీ విజయ్ దివస్ సందర్భంగా భారత సాయుధ దళాల ధైర్యసాహసాలు, త్యాగాలను స్మరించుకున్నారు. 'మన చరిత్రలో గర్వించదగిన క్షణం' అని ఈ విజయాన్ని ప్రధాని మోదీ అభివర్ణించారు.

భారత సైనికుల అచంచలమైన సంకల్పం, నిస్వార్థ సేవ దేశాన్ని రక్షించాయని, ఈ విజయం తరతరాలకు స్ఫూర్తిని అందిస్తూనే ఉంటుందని ప్రధాని ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. మిగతా 2లో

### అమరావతిలో పొట్టి

# శ్రీరాములు మెమోరియల్ పార్క్

**6.8 ఎకరాల స్థలంలో మెమోరియల్ పార్క్**


ఏపీ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ పార్క్ పనులు వేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.

పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని నెల్లూరులో నిర్వహించారు.



ఏపీ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ పార్క్ పనులు వేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి మిగతా 2లో

# వృద్ధుడు కనబడుటలేదు.



**ఎర్రగొండపాలెం డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం మండలంలోని గంగుపల్లి గ్రామంలో జరిగిన ఘటన. కేసన బోయిన పెద్ద మల్లయ్య( 76) అనువృద్ధుడు డిసెంబర్ 11 తేదీ నుండి కనబడుటలేదని ఆయన కుమార్తె పారా పుల్లమ్మ ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. షుగర్ బీపీ టాబ్లెట్లు కోసం యర్రగొండపాలెం వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎవరికైనా ఆచూకీ తెలిసినచో కింది నంబర్లకు సమాచారం ఇవ్వవలసిందిగా ఎస్సై పి చౌడయ్య తెలియజేశారు. సెల్ నం :9121102193.

# ధాన్యం కొనుగోలు కేంద్రానికి కూటమి నాయకులు రైతులు విచ్చేయండి

నందిపల్లి వెంకటరమణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో బుధవారం నాతవరం గ్రామంలో గల రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రం ఉదయం 10 గంటలకు ప్రారంభించడం జరుగుతుంది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొన ఉన్నందున నాతవరం మండలంలో గల తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు మండలంలో గల రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నందిపల్లి వెంకటరమణ కోరారు

# గోకవరం సీహెచ్‌సీలో గర్భిణీలు, రోగులకు నిత్య సేవలు





**గోకవరం, డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రజాసేవా కార్యక్రమాలు గోకవరం మండలంలో నిరంతరంగా కొనసాగుతున్నాయి. ఈ సేవల్లో భాగంగా గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో గర్భిణీలు, వివిధ రోగాలతో చికిత్స పొందేందుకు వచ్చే పేద ప్రజలకు పాలు, రొట్టెలు, పండ్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. సుమారు రెండేళ్ల కాలంగా ఎలాంటి అంతరాయం లేకుండా ప్రతి మంగళవారం ఈ సేవా కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, రోగులు పోషకాహారం అందక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని కంబాల శ్రీనివాసరావు ప్రారంభించి, నిరంతరం కొనసాగిస్తున్నారు. ఈ మంగళవారం కూడా యథావిధిగా రామసేన సిబ్బంది వీరబాబు, ప్రకాష్ ఆసుపత్రికి వచ్చిన గర్భిణీలు, రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, తన సేవా కార్యక్రమాలు భవిష్యత్తులోనూ అదే నిబద్ధతతో కొనసాగుతాయని తెలిపారు. తన వద్దకు కష్టాల్లో ఉన్నవారు సహాయం కోసం వచ్చినప్పుడు ఎప్పటికీ 'లేదు' అనకుండా, సాధ్యమైనంత వరకు సహకారం అందించి పంపించడం తన ధర్మమని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమం పట్ల ఆసుపత్రికి వచ్చే రోగులు, గర్భిణీలు హర్షం వ్యక్తం చేస్తూ, ఇటువంటి మానవీయ సేవలు మరింత మంది చేపట్టాలని ఆకాంక్షించారు.

# నాటు సారా పిలుపును ధ్వంసం చేసిన నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల గుమ్మడి కొండ గ్రామ పరిసర ప్రాంతంలో తాండవ ఏటి పక్కన గల కొండ ప్రాంతంలో అక్రమంగా నిలవ ఉంచిన సుమారు 300 లీటర్లు నాటు సారా పిలుపును మంగళవారం నాతవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై తార్కేశ్వరరావు వారి సిబ్బందితో కలిసి ధ్వంసం చేయడమైనది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా సారాయి కాసిన అమ్మిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించడమైనది

# మీడియా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: గోకవరం మండల కన్వీనర్ చంటిబాబు





**గోకవరం, డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో మీడియా మిత్రుల సేవలను గుర్తిస్తూ గోకవరం మండల కన్వీనర్‌గా ఇటీవల ఎన్నికైన పిల్లి అర్జున సారథి (చంటిబాబు) ఆధ్వర్యంలో హాట్‌స్పాట్ సమీపంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన విలేకరులతో నేరుగా సంభాషిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ, ప్రజలకు మరియు ప్రభుత్వానికి వారధులుగా నిలిచి పనిచేస్తున్న విలేకరులు ఎటువంటి ప్రతిఫలాలను ఆశించకుండా సమాజ హితం కోసం సేవలందించడం అభినందనీయమని అన్నారు. అయితే ప్రజల మంచికోసం పనిచేస్తున్న మీడియా మిత్రులను సరైన స్థాయిలో గుర్తించకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. జగ్గంపేట నియోజకవర్గ శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ దృష్టికి విలేకరుల సమస్యలను తీసుకువెళ్లి, ముఖ్యంగా వారికి ఇళ్ల స్థలాల కల్పన దిశగా తాను పూర్తి స్థాయిలో కృషి చేస్తానని చంటిబాబు స్పష్టం చేశారు. మండల కన్వీనర్ హోదాలో మీడియా మిత్రుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గోకవరం జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు నక్క రామరాజు, ప్రధాన కార్యదర్శి మహిపాల పాండు, ఉపాధ్యక్షుడు అబ్దుల్లా చంటిబాబును శాలువాతో ఘనంగా సత్కరించి, పూల బొకేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోకవరం జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసుబాబు, సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, పార్టీ మండల కార్యదర్శి పోసిన ప్రసాద్, మండిగ గంగాధర్, ఎస్. బాబు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# యువతను బానిస చేసే మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం....డివైఎఫ్ఐ




**దేవనకొండ డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** యువతను యువశక్తిని బానిసలుగా, వ్యసనపరులుగా మార్చే మాదక ద్రవ్యాలకు వ్యతిరేక పోరాటాలలో యువత ముందుండాలని భారత ప్రజాతంత్ర యువజన సంఘం ( డివైఎఫ్ఐ) పోరాటాలకు అండగా నిలవాలని డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు మహేంద్ర, ఉపాధ్యక్షులు కే.బీ నాగేంద్ర,వీరేంద్ర నాయుడు లు పేర్కొన్నారు.... మంగళవారం నాడు దేవనకొండ మండల కేంద్రంలో డివైఎఫ్ఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం మండల ఉపాధ్యక్షులు జి ఎన్ ఆర్ నాగేంద్ర అధ్యక్షతన జరిగింది .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దురాశతో కొంతమంది స్వలాభం కోసం చేస్తున్న డ్రగ్స్, గంజాయి వ్యాపారాల వలన యువత బానిసలుగా మారి సమాజానికి, కుటుంబానికి వ్యతిరేకంగా మారుతున్నారని డ్రగ్స్ కు దూరంగా యువత ఉండాలని వారు పేర్కొన్నారు డ్రగ్స్ పై అవగాహన కల్పించేందుకు అధికారులు కలిసి రావాలని అదేవిధంగా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా కఠినంగా అధికారులు వ్యవహరించాలని వారు పేర్కొన్నారు త్వరలో మండల వ్యాప్తంగా భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ )ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు... అదేవిధంగా మండలంలోని మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని గ్రామీణ ప్రాంతాల అంతర్గత రోడ్లు అద్వాన పరిస్థితిలో ఉన్నాయని గ్రామాల్లో సి.సి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ లేక సరైన విద్యుత్ సదుపాయం అందక ప్రజలు తీవ్ర ఇక్కడ గురవుతున్నారని మౌలిక సదుపాయాలు త్వరలో డివైఎఫ్ఐ అన్ని గ్రామాల్లో సర్వే చేసి మండల వ్యాప్తంగా దశల వారి ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చూస్తుందని వారి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు రవితేజ రంగస్వామి రాముడు లోకయ్య తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నియోజకవర్గంలోని ప్రతి పల్లెలను సందర్శిస్తాం.డాక్టర్ మన్నే రవీంద్ర



**ఎర్రగొండపాలెం ఆర్సి ఇంచార్జ్, డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం లో రోజురోజుకు అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, ముందుకొచ్చి చెప్పటానికి కార్యకర్తలు భయపడుతున్నారని డాక్టర్ మన్నే రవీంద్ర అన్నారు. మంగళవారం నాడు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా అన్ని సంక్షేమ పథకాలు నెరవేరుస్తూ వస్తుందని, ఇక్కడ ఇన్చార్జిగా ఉన్న ఎరిక్సన్ బాబు నియంతగా వ్యవహరిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ పార్టీలో భిన్నత్వం చూపిస్తూ పార్టీ అభివృద్ధికి భంగం కలిగిస్తున్నారని అన్నారు.కార్యకర్తలు తమకు న్యాయం జరగడం లేదని తమకు ఏ కరువు పెట్టగా అందుకోసమే ఈ సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు.రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తాము కృషి చేస్తామని ఒకటవ తారీఖు నుండి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి పార్టీని బలపరుస్తామని అన్నారు.అనంతరం అంబాటి వీరారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోసం టిడిపి పార్టీ కోసం నియోజకవర్గంలోని నాయకులు పగలు రాత్రి ఎంతో కష్టపడి ఇన్చార్జి ఎరిక్షన్ బాబుతో తిరిగి 35 వేల మెజారిటీని 5 వేలకు తెచ్చామని దానికి ముఖ్య కారణం డాక్టర్ మన్నే రవీంద్ర అని,అంతేకాకుండా నియోజకవర్గ ఇన్చార్జిగా ఎరిక్సిన్ బాబు రావడానికి ముఖ్య కారణం కూడా ఆయనే అని అన్నారు. ఎరిక్సిన్ బాబును ఓడించదలుచుకుంటే ఆయన, ఆయన కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరిగి ఎందుకు ప్రచారంలో పాల్గొంటారు అని అన్నారు. ఆయన పార్టీకి గత 40 సంవత్సరాలు నుండి అంకితభావంతో పనిచేశారని, రాజకీయంగా పోగొట్టుకున్న వ్యక్తే గాని ఎప్పుడు ఎవరిని ఏమీ ఆశించలేదని అన్నారు.ప్రస్తుతం నియోజకవర్గంలో అవినీతి విలయతాండవం చేస్తుందని ఇసుకపై టన్నుకు 350 రూపాయలు వసూలు చేస్తున్నారని, ప్రతి కాంట్రాక్టు పనులకు కమిషన్లు వసూలు చేస్తున్నారని ఇకపై జరుగుతున్న అవినీతిని చూస్తూ ఊరుకోమని త్వరలో వీటన్నిటిపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు, నారా లోకేష్ కు జరుగుతున్న అవినీతిపై సమగ్ర నివేదిక అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలమూరు జనార్ధనస్వామివారిని దర్శించుకున్న వాడపల్లి దేవస్థానం ప్రధానార్చకులు.




**ఆలమూరు, డిసెంబర్ 16(అఖండ భూమి న్యూస్):** నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి వారిని కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రధాన అర్చక బృందం దర్శనం చేసుకున్నారు. వారికి ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం ఆలయ అర్చకులు. ఖండవల్లి ప్రభాకర్ ఆచార్యులు, అంగర రంగాచార్యులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీమహావిష్ణువు ఏక వింశతి అవతారాల్లో ఒకటైన జనార్ధన స్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.

# గూటం వారి ఓణీల శుభకార్యంలో పాల్గొన్న డాక్టర్ చల్లా



**ఆలమూరు, డిసెంబర్ 16(అఖండ భూమి న్యూస్):** డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరు గ్రామంలోని సంత మార్కెట్, అంబేద్కర్ పేట వద్ద గూటం గంగరాజు-మేరీ దంపతుల మనవరాళ్లు, శ్రీనివాస్-తులసి దంపతుల కుమార్తెలు చిరంజీవి రత్నప్రియ, చిరంజీవి నిత్య హాసినిల ఓణీల శుభ కార్యక్రమం ఘనంగా జరిగింది. గూటం వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ఈ వేడుకకు సేవా ప్రతులు,ప్రముఖ పారిశ్రామికవేత్త, జాతీయ అవార్డు గ్రహీత, అంబేద్కర్కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు హాజరయ్యారు.? ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ, రత్నప్రియ, నిత్య హాసినిలు విద్యతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చిన్నారులు రత్నప్రియ, నిత్య హాసిని లు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, కష్టపడి చదివి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని కోరారు. సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని, వారి కలలన్నీ సాకారం కావాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.ఆయన ఆశీస్సులు కుటుంబ సభ్యులను సంతోషపరిచాయి.ఈ కార్యక్రమంలో చల్లా లక్ష్మీ భూషణం,ఎలుగుబంటి బూరయ్య,గొల్లపల్లి కిరణ్, నేతల అశోక్,ఎరుకొండ గణేష్, లంకె వెంకటరెడ్డి, మద్ద మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల ముంగిట దాళ్వా సాగునీరు, చొప్పెల్ల ఛానల్ పనులను ప్రారంభించిన డీసీ చైర్మన్ మెర్ల గోపాలస్వామి



**ఆలమూరు, డిసెంబర్ 16(అఖండ భూమి న్యూస్):** రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా, ప్రస్తుత దాళ్వా సీజన్‌లో ఆరు గ్రామాల రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా ఆలమూరు మండలంలో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆలమూరు మండల డీసీ చైర్మన్ మెర్ల గోపాలస్వామి ఆధ్వర్యంలో చొప్పెల్ల వాటర్ ఛానల్‌కు సంబంధించిన పూడికతీత మరియు గొడ్డు కాలవల డ్రైన్ పనులను ప్రారంభించారు.చొప్పెల్ల ఛానల్ పరిధిలోని ఆరు గ్రామాలకు సాగునీరు అందించడంలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఉండటానికి కాలవలపై క్రాస్ బండ్లు వేసే పనులను చైర్మన్ స్వయంగా పర్యవేక్షించారు.ఈ పనులు వేగవంతంగా పూర్తి చేయడం ద్వారా చివరి ఆయకట్టు రైతులకు కూడా పుష్కలంగా నీరు అందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మెర్ల గోపాలస్వామి మాట్లాడుతూ ప్రతి నీటి సంఘం ప్రెసిడెంట్ అప్రమత్తంగా ఉండి, తమ పరిధిలోని రైతులకు నీటి సరఫరాలో ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గొడ్డు కాలవల ద్వారా నీరు వృధా కాకుండా, పంట పొలాలకు సక్రమంగా సాగు నీరు చేరేలా పనులను వేగవంతం చేశామని పేర్కొన్నారు.దాళ్వా సాగు ప్రారంభంలోనే చైర్మన్ చొరవ తీసుకుని నీటి సరఫరా మార్గాలను చక్కదిద్దడంపై ఆరు గ్రామాల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో నీరు అందడం వల్ల ఈ ఏడాది పంట దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని వారు ఆశిస్తున్నారు.

# గుళ్లపల్లి ఎస్ టి కాలనీలో ఆధార్ క్యాంపు



**చెరుకుపల్లి డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని గుళ్లపల్లి ఎస్టీ కాలనీలో మండల అధికారుల ఆధ్వర్యంలో గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ క్యాంపు నిర్వహించడం అయినది ఆధార్ లేని గిరిజనులకు తెలియపరిచి ఆధార్ క్యాంపు వద్దకు తీసుకొని వచ్చి దగ్గర ఉండి అప్లై చేయించిన యానాదుల( గిరిజన) బాపట్ల జిల్లా యూత్ ఫెడరేషన్ అధ్యక్షుడు చౌటూరి రమేష్

# రబీ 2025 ఈ పంట నమోదు చేసుకోవాలి. వ్యవసాయాధికారి,కే నీరజ.



**యర్రగొండపాలెం డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం మండలంలోని తమ్మడపల్లి మరియు గుర్రపు శాల గ్రామాలలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీమతి కే నీరజ మాట్లాడుతూ ఈ రబీ లో పంట సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు ఈరోజు నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. మండలంలో ఎక్కువ విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు చేయడం జరిగింది. పంటలకు సరిపడా యూరియా నిల్వలు రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయి. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు అని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి సాగు చేస్తున్న కంది పంటను పరిశీలించారు. కంది పంట పూత దశలో ఉంది. ఈ సంవత్సరం అనుకూల వర్షపాతం వలన కంది పంట ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉంది. కంది పంటలో పూతరాలడం గమనించడం జరిగింది. దీని నివారణకు ప్లానోఫిక్స్ అనే మందును 0.5 మిల్లీ లీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు. నీటి ఎద్దడికి గురైనట్లయితే యూరియా 20 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని సూచించారు. ప్రభుత్వం వారు ఈ సంవత్సరం కూడా కందులు కొనుగోలు చేస్తారని తెలియజేశారు. విత్తన కంపెనీల ద్వారా సాగు చేసే మొక్కజొన్న రైతులు తప్పనిసరిగా కంపెనీ వారి దగ్గర నుండి ఒప్పంద పత్రాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# చిన్నారిని దీవించిన తాటిపర్తి చంద్రశేఖర్.



**ఎర్రగొండపాలెం డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరి కష్టసుఖాలను పాలుపంచుకుంటూ అందరిలో ఒకడిగా మెలుగుతూ ప్రతి కార్యక్రమంలో పాల్గొంటున్న ఎర్రగొండపాలెం వైకాపా శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ మంగళవారం నాడు వైకాపా నాయకులు భూమిరెడ్డి మనవరాలి జన్మదిన వేడుకల్లో పాల్గొని నిండు నూరేళ్లు వర్ధిల్లాలని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సీయోను ప్రార్థన మందిర క్రిస్మస్ వేడుకలు - పేదలకు వస్త్ర వితరణ





**జగ్గంపేట/గుర్రప్పాలెం, డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం, గుర్రప్పాలెం గ్రామంలోని సీయోను ప్రార్థన మందిరంలో సోమవారం (15వ తేదీ) క్రిస్మస్ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన రెవ. పాస్టర్ జాన్ ప్రసన్న కుమార్ సజ్జా దైవ సందేశాన్ని అందించారు. ఏసుక్రీస్తు జననం లోకానికి శాంతి, ప్రేమ మరియు సంతోషాన్ని తీసుకువచ్చిందని, సాటి మనుషుల పట్ల సేవాభావంతో ఉండటమే నిజమైన క్రిస్మస్ అని పాస్టర్ జాన్ ప్రసన్న కుమార్ పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి, కొవ్వొత్తుల ఆరాధన నిర్వహించారు. పిల్లలు, యువకులు ప్రదర్శించిన క్రిస్మస్ నాటికలు , నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

**సేవా కార్యక్రమాలు:** క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని చర్చి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. నిరుపేదలకు అన్నదానం చేశారు. అలాగే గ్రామంలోని నిరుపేద విధవరాళ్లకు వస్త్రాలను (చీరలను) పంపిణీ చేసి క్రీస్తు ప్రేమను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, విశ్వాసులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సక్రమంగా పనిచేయని విలేజ్ క్లినిక్‌లపై జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ






**గోకవరం, డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె. వెంకటేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిసెంబర్ 16న ఆంధ్రజ్యోతి దినపత్రిక రాజమహేంద్రవరం ఎడిషన్‌లో ప్రచురితమైన "సక్రమంగా పనిచేయని విలేజ్ క్లినిక్‌లు" అనే వార్త నేపథ్యంలో స్పందించిన ఆయన, కొత్తపల్లి%-%1, కొత్తపల్లి%-%2 హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లను అనూహ్యంగా సందర్శించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఆయా సెంటర్లలో పనిచేస్తున్న మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులు, హాజరు పట్టికలు, సేవల అమలు తీరును పరిశీలించారు. విలేజ్ క్లినిక్‌లు విధివేళల్లో తప్పనిసరిగా తెరిచి ఉండాలని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టంగా సూచించారు. కొత్తపల్లి%-%1 హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌లో పనిచేస్తున్న ఎమ్.ఎల్.హెచ్.పీ శ్రావ్య ఇటీవల మరణించడంతో, ఆ కేంద్రానికి తాత్కాలిక ఇన్‌చార్జ్ బాధ్యతలను కొత్తపల్లి%-%2లో పనిచేస్తున్న ఏఎన్ఎంకు అప్పగించినట్లు తెలిపారు. ఆమె ఇతర పనులకు వెళ్లిన సమయంలో కూడా సెంటర్ ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని వైద్యాధికారి డా. తిరన్ ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీల్లో వైద్యాధికారి డా. నిఖిత కూడా పాల్గొని, క్లినిక్‌ల పనితీరు, వివిధ నివేదికలపై జిల్లా వైద్యాధికారికి వివరించారు. హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి, నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఇలాంటి నిర్లక్ష్యాలు పునరావృతం కాకుండా కఠినంగా పర్యవేక్షణ చేపట్టాలని వైద్యాధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## వైకుంఠ ఏకాదశి మహా పర్వదినానికి ముస్తాబవుతున్న ఆలమూరు జనార్ధన స్వామిస్వామివారి ఆలయం




**ఆలమూరు, డిసెంబర్ 16(అఖండ భూమి న్యూస్):** ధనుర్మాసంలో విష్ణు ఆరాధన మోక్షదాయకమని మన పురాణాలు తెలియజేస్తున్నాయి. శ్రీ మహావిష్ణువు ఏకవింశతి అవతారాల్లో ఒకటైన జనులను పాపకర్మాల నుంచి ఉద్ధరించే జనార్ధన స్వామివారిని మార్గశిర, ధనుర్మాసాల్లో దర్శించుకోవడం ద్వారా ధార్మికమైన కోరికలు నెరవేరతాయని, స్వామి వారి కృపాకటాక్షాలు లభిస్తాయని పురాణాలు తెలుపుతున్నాయి. అందుకే భక్తులు అధిక సంఖ్యలో నవ జనార్ధన ఆలయాలను ధనుర్మాసంలో దర్శించుకుంటారు. నారద ప్రతిష్ఠిత నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి ఆలయంలో ఈనెల 30వ తేదీన రానున్న వైకుంఠ ఏకాదశి మహా పర్వదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు తెలిపారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారని, ఆలయ అర్చకులు ఖండవిల్లి ప్రభాకరాచార్యులు ,అంగర రంగాచార్యులు వైకుంఠ ఏకాదశి మహా పర్వదినం రోజు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఉత్తర ద్వారానికి మెరుగులు దిద్దినట్లు తెలిపారు. ముక్కోటి ఏకాదశి రోజు ఉత్తర ద్వార దర్శనం ద్వారా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధనస్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఏ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## నందికొట్కూరు పట్టణం లో ఆల్ప్రాజోలం డ్రగ్స్ తయారీ గుట్టు రట్టు చేసిన నార్కోటిక్ పోలీసులు..





**నందికొట్కూరు డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో డ్రగ్స్‌కు సంబంధించిన ఆల్ప్రాజోలం తయారీ ఘటన కలకలం రేపింది. మంగళవారం మద్దూరు నగర్‌లోని చైతన్య స్కూల్ ఎదురుగా ఉన్న ఓ ప్రైవేట్ భవనంలో డ్రగ్స్ కు సంబందించి తయారీ జరుగుతోందన్న సమాచారంతో నార్కోటిక్ పోలీసులు రాత్రి నుంచి ఆకస్మిక సోదాలు నిర్వహించారు. సదరు భవనాన్ని సురేష్‌కు సంబంధించిన ఓ యజమాని వద్ద అద్దెకు తీసుకుని, గత రెండు నెలలుగా గుట్టుచప్పుడు కాకుండా ఆల్ప్రాజోలం తయారీ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. గత కొంతకాలంగా ఈ వ్యవహారం రహస్యంగా కొనసాగుతుండటంతో ముందుగానే పోలీసులు నిఘా ఏర్పాటు చేసి, పక్కా సమాచారంతో దాడులు నిర్వహించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. స్వాధీనం చేసుకున్న సామగ్రి వివరాలు, నిందితుల పూర్తి సమాచారం ఇంకా వెల్లడించాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## నేడు బొందిమడుగులకు ఎమ్మెల్యే రాక.



**సర్పంచ్ చౌడప్ప.**

**తుగ్గలి డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** మండలం పరిధిలోని బొందిమడుగుల గ్రామానికి ఎమ్మెల్యే కెఈ శ్యాం కుమార్ నేడు ఉదయం 10.00 గంటలకు వస్తున్నట్లు సర్పంచ్ చౌడప్ప తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ చౌడప్ప మాట్లాడుతూ బొందిమడుగుల లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులైన మారెళ్ళ? బొందిమడుగుల బ్రిడ్జి, సిమెంట్ రోడ్లు ను ప్రారంభించేందుకు ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ వస్తున్నట్లు తెలిపారు. కావున మండలంలోని సంబంధిత ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ చౌడప్ప కోరారు.


## ఆంధ్రనాట్య పోటీలలో సీనియర్స్ జూనియర్స్ విభాగంలో గుర్తింపు స్థానాలని గెలిచుకున్న నాట్యాచార్యులు





**రాజమహేంద్రవరం డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** స్వరనర్తన వారి అధ్వార్యంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రియేటివిటి మరియు కల్చరల్ కమిషన్ మరియు ఆంధ్రనాట్య సంగమం సంయుక్త అధ్వర్యంలో నిర్వర్తించిన ( విజయవాడ ) ఆంధ్రనాట్య పోటీలలో శ్రీ శివ సాయి కూచిపూడి మరియు ఆంధ్రనాట్య కళాక్షేత్రం నిర్వాహకులు శ్రీ తణుకు సాయి మాధవి విద్యార్థులకు సీనియర్ విభాగంలో ద్వితీయ బహుమతి, శ్రీ ప్రసాద్ నృత్యనికేతన్ నిర్వాహకురాలు క్షీర సాగరిక శిష్యులకు జూనియర్స్ విభాగంలో ద్వితీయ బహుమతి, కళాప్రియ నృత్య కళాక్షేత్రం నిర్వాహకులు ఆచంట చంద్రశేఖర్ గారి శిష్యులకు సీనియర్ విభాగంలో కన్సోలేషన్ బహుమతి రాజమహేంద్రవరమునకు ఆంధ్రనాట్యానికి వైభవము కల్పించి ఈ బహుమతులను తీసుకొచ్చిరి. అలాగే పద్మమోహన్ (స్వరనర్తన అధినేత) మరియు ఆచంట చంద్రశేఖర్ (పేరిణి) మాస్టారు గారు పిల్లలకు నాట్యము నందు క్రుషి చేయమని సలహా ఇచ్చిరి. వీరు రాజమహేంద్రమునకు యనలేని కీర్తి దక్కించురని పవిత్ర హిందూ ధర్మ మూలాలకు చిరంజీవులు అభి, కిరణ్మయి , తేజ, హాసిని, ఐశ్వర్యలు మార్గదర్శకులుగా నిలుస్తారు అని హిందూ ధర్మ రక్షణ కమిటీ నిర్వాహకులు ( %ఎణ=వా% ) ప్రతిభను కోని ఆడారు

## పుల్లల చెరువు కేజీబీ లో ఆకస్మిక తనిఖీ చేసిన సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్



**పుల్లల చెరువు డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల పరిధిలో ని కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ మంగళవారం నాడు పుల్లల చేరువు కేజీబీవీ లో ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా పాఠశాల రికార్డులు, మెను, విద్యార్థుల వర్క్ బుక్స్, విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. పరిశీల అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వంద రోజులు యాక్షన్ ప్లాన్ ఎలా జరుగుతుందో కనుక్కున్నారు. మంచిర్యాంకులతో పాస్ అయ్యి పుల్లలచెరువు కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. క్రమశిక్షణ పద్ధతిలో విద్యార్థులకి బోధన చెబుతున్న ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వానిని అభినందించారు. మెను, ప్రకారం విద్యార్థులకు గుడ్డు, స్నాక్స్, చిక్కీలు, రాగి జావా, లాంటివి అందిస్తున్న పాఠశాల స్టాఫ్ ని అభినందించారు . అలాగే విద్యార్థులకు సామాగ్రి శిక్షణ గురించి వివరించారు.విద్యా వ్యవస్థను మెరుగుపర్చేందుకు2003లో ప్రభుత్వం రాజీవ్ విద్యా మిషన్ ఏర్పాటు చేసింది. అనంతరం అది సమగ్ర శిక్షా అభియాన్గా, ఆ తర్వాత సమగ్ర శిక్షాగా మా రింది. ఇందులో పనిచేసేందుకు కాంట్రాక్ట్ పద్ధతిని అప్పట్లో ఉద్యోగులను నియమించారు. జిల్లాస్థాయి లో ఏపీఓలు, సిస్టం అనలిస్టులు, మండలస్థాయిలో సీఆర్పీలు, ఎంఐఎస్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, మెసెంజర్లు, పీటీఐలు, కేజీబీవీల్లో ఎస్ఓలు,సీఆర్టీలు, అకౌంటెంట్లు, హెడ్కుక్లు, వాచ్మెన్లు, ఏఎన్ఎంలు, పీజీ సీఆర్టీలు పనిచేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 580 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నారు. వీరికి రూ. 7 వేల నుంచి రూ.32 వేల వరకు జీతాలు చెల్లిస్తున్నారు.ఈ తనిఖీ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసీ అనిల్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి ఇందిరా ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాశవాణి,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# మల్లవరం అగ్నిప్రమాద బాధితులకు టిడిపి అండ







**గోకవరం, డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం మల్లవరం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లు పూర్తిగా దగ్ధమై నిరాశ్రయులైన బాధిత కుటుంబాలను జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుల కష్టాలను స్వయంగా తెలుసుకుని, తక్షణ సహాయంగా ఐదు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, రూ.5,000 నగదు అందజేశారు. మల్లవరం గ్రామానికి చెందిన ముమ్మన గంగరాజు, ముమ్మన పెద్దకాపు, యల్లంశెట్టి వీర్రాజు, యల్లంశెట్టి వెంకటరమణ, కర్ణం నూక రత్నం కుటుంబాలకు చెందిన రెండు తాటాకుల ఇళ్లలో అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం సంభవించి పూర్తిగా కాలిపోయాయి. ఈ ఘటనలో సుమారు రూ.10 లక్షల విలువైన ఆస్తి నష్టం సంభవించిందని బాధితులు జ్యోతుల నవీన్‌కు వివరించారు. దీంతో ఐదు కుటుంబాలు అన్నివిధాలా నష్టపోయి తీవ్ర ఆవేదనకు గురయ్యాయి. బాధితులను పరామర్శించిన జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, ఈ అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయిన కుటుంబాలకు తాము అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ద్వారా ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయం, రుణ సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. బాధితులు తిరిగి సాధారణ జీవనానికి చేరుకునే వరకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు పార్టీ తరపున కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లా చంటిబాబు, ఉంగరాల రాము, ఎస్వీఎస్ అప్పలరాజు, దాసరి తమ్మన్న దొర, దాసరి సీతారామకృష్ణ, మల్లవరం గ్రామ సర్పంచ్ యిదుదుల లక్ష్మి%-%అర్జునరావు, ఎంపీటీసీ సభ్యులు మరిసే అరుణ (అప్పారావు), సత్యం రాజా, లంక శ్రీను, సీరందాసు రాజు, గొర్రపల్లి శ్రీను, పల్లెల సురేష్, దండుపాటి శ్రీను, అందే రాజీవ్, ఇంజురుపు జగదీష్ కుమార్, జి.వి. నాయుడు, కొమరపు శివ, పల్లెల రమణ, ఈరోతి శ్రీను, పడాల నూకరాజు, సేనాపతి అబ్బులు, దండుపాటి నాగు, పడాల వెంకన్న, మరిసే పాండవ, పల్లెల కళ్యాణం, పడాల నాగేశ్వరావు, పల్లెల మహాలక్ష్మి, కొల్లి వీరబాబు, దాకరపు లోవరాజు, గంట బాబూరావు, అల్లం శ్రీను, కరణం గోవింద్ తదితర పాలకవర్గ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మురళి కొండ అభివృద్ధికి రూ.2.50 కోట్లు బొమ్మూరు పరిధిలో రూ.3 కోట్లతో 11 అభివృద్ధి పనులు ప్రారంభం

మురళి కొండ రూపురేఖలు మారుస్తూ పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు

2026 మార్చి చివరిలోపు పనుల పూర్తి లక్ష్యం

ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి...





**రాజమహేంద్రవరం డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** మురళి కొండ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారేలా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. మంగళవారం బొమ్మూరు పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ 2014%-%19 మధ్య కొన్ని అభివృద్ధి పనులు చేపట్టామని, 2019%-%24 మధ్యకాలంలో పనులు నిలిచిపోయినా, తిరిగి మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వేగంగా అభివృద్ధి పనులు ప్రారంభించామని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మరిన్ని నిధులు సమకూర్చి అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే రూరల్ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద మధురానగర్‌లో రూ.1.50 కోట్లు, నేతాజీ నగర్‌లో రూ.1 కోటి వ్యయంతో పలు పనులు పూర్తి చేశామని తెలిపారు. ఇప్పుడు మరో రూ.3 కోట్లతో కొత్త పనులు చేపట్టనున్నామని, అందులో మురళి కొండ ప్రాంతానికే రూ.2.5 కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. మొత్తం 11 పనుల ద్వారా రోడ్లు, కాలువలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. వెంకటేశ్వర నగర్‌కు రూ.13 లక్షలు, ప్రశాంతి నగర్ చెరువు గట్టుకు రూ.12 లక్షలు, పాత బొమ్మూరు%-% మధురానగర్ ప్రాంతాలకు రూ.25 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనులన్నీ మార్చి చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రధాన డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రుడా లేదా ఇతర గ్రాంట్ల ద్వారా పనులు చేపడతామని పేర్కొన్నారు. సాటిలైట్ సిటీ%-%పాత బొమ్మూరు కలుపుతూ రూ.1 కోటితో డ్రెయిన్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే రానున్న పుష్కరాల నాటికి ఈ ప్రధాన మార్గంలో 60 అడుగుల వెడల్పుతో రహదారి నిర్మాణంపై ఆలోచన చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, కామిని భాస్కర్, బీమరశెట్టి రమేష్, పిల్లా తనూజా, పలివెల సత్యనారాయణ, నడిగట్ల కామేష్, పేట వీరలక్ష్మి, కోటిపల్లి అమ్ములు, రాయుడు సునీల్, పితాని రాజు, మత్సేటి త్రిలోక్, రాయుడు అలేఖ్య, మరడాపు బ్రదర్స్, చిట్టూరి రమణ, కంచర్ల లక్ష్మి, గుత్తుల శ్రీనివాస్, సాంబారి సతీష్, అడ్డాల శ్రీనివాస్, యార్లగడ్డ సునీల్, కోట్ల దుర్గా, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి వచ్చాక రెండు బ్లాక్ లు పూర్తయ్యాయి





- మెడికల్ కాలేజీ సమస్యలు మా దృష్టికి వచ్చాయి
- సీఎం చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, సత్య కుమార్ దృష్టిలో పెడతా
- గత పాలకులు చేసిన తప్పులు మాకు శాపాలుగా మారాయి
- ఒకొక్కటి సరిచేసుకుంటూ వెళుతున్నాం
- దేశంలో పలు కళాశాల పిపిపి పద్ధతిలో నడుస్తున్నాయి
- రూ. 5 వేల కోట్ల అప్పుతో 17 కళాలలని చెప్పి దారి మళ్లించేసారు
- కోటి సంతకాలు సేకరణ చేశామని ఒక పార్టీ సంబరాలా
- నిజంగా కోటి సంతకాలు అయ్యాయా ఆత్మ పరిశీలన చేసుకోవాలి
- కనీసం విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారా
- మెడికల్ కాలేజీ సమస్యలపై సమీక్ష అనంతరం ఎమ్మెల్యే వాసు

**రాజమహేంద్రవరం డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** మెడికల్ కాలేజీ అసంపూర్తిగా ఉంటె, కూటమి ప్రభుత్వం వచ్చాక రూ. 11 కోట్ల ఎం సిహెచ్ బ్లాకులో రెండు అంతస్తులు పనులు పూర్తిచేయడం వలన థర్డ్ ఇయర్ విద్యార్థులకు క్లాసులకు అనువుగా ఉందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. అయితే తరచూ ఇక్కడ సందర్శిస్తునే ఉన్నామని, ఇంకా సమస్యలు ఉన్నాయని అన్నారు. మంగళవారం ఉదయం గవర్నమెంట్ మెడికల్ కాలేజీని కూటమి నాయకులతో కల్సి ఆయన సందర్శించారు. విద్యార్థులు, సిబ్బంది , ఎపి ఎం ఎస్ ఐ డి సి అధికారులతో సమావేశం అయ్యారు. కొత్తగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజ్ భవనం, హాస్టల్ నిర్మాణ పనులు మందగమనంగా జరగడం వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించి, సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే వాసు మీడియాతో మాట్లాడుతూ కాలేజీకి టైం లైన్ రావాలని, హాస్టల్ నిర్మాణం జి ప్లస్ 7నిర్మాణ దశలో ఉందని అన్నారు. హాస్టల్ నిర్మాణం కూడా తగిన సమయంలో తగిన సమయంలో పూర్తికాకపోతే విద్యార్థులు ఇబ్బంది పడతారని అయన అన్నారు. హాస్టల్ లో చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని, హాట్ వాటర్ కి సంబంధించి గీజర్స్ పనిచేయడం లేదని, స్టడీ రూమ్ లో సౌకర్యాలు లేవని ఆయన అన్నారు. కాలేజీ అయ్యాక హాస్టల్ కి వచ్చి చదువుకోడానికి కనీస వసతులు లేకపోవడం విచారకరమన్నారు. గత పాలకులు చేసిన తప్పులు తమకు శాపాలుగ మారుతున్నాయని ఎమ్మెల్యే వాసు అన్నారు. కట్టిన కాలేజీల్లో కూడా సౌకర్యాలు అధ్వాన్నంగా ఉన్నాయని, వాటిని సరిచేసుకుంటూ వెళుతున్నామని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఇన్ని సమస్యలు వెంటాడుతుంటే , నిర్మాణాత్మక సూచనలు ఇవ్వడం మానేసి కోటి సంతకాల సేకరణ అంటూ వైసిపి వాళ్ళు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. విద్యాసంస్థలతో రాజకీయాలు అనేది చాలా ఆశ్చర్యంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కోటి సంతకాలు నిజంగా అయ్యాయా అనేది ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ఎందుకంటే సిటీ నియోజక వర్గంలోనే 100, 200ఇచ్చి సంతకాలు చేయించారని ఆయన ఆరోపించారు. కనీసం బాధ్యతగా విద్యార్థుల సమస్యలు అడిగారా అని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. గెలిస్తేనే వచ్చి, లేకుంటే గాలికి వదిలేస్తారా అని ఆయన నిలదీశారు. ఇక్కడ గుర్తించిన సమస్యలను మంత్రులు నారా లోకేష్, సత్య కుమార్ దృష్టిలో పెడతానని ఎమ్మెల్యే వాసు చెప్పారు. అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టిలో పెడతామన్నారు. బాధ్యతగా తీసుకుని అన్నింటిని పూర్తిచేస్తామని అన్నారు. సెప్టెంబరు లోగా హాస్టల్ లో కొన్ని ఫ్లోర్స్ అయినా తేవాలని, అలాగే సమయం నిర్ణయించుకుని సరిచేయాలని చూస్తున్నామని అన్నారు. నిజానికి మెడికల్ కాలేజీల కోసం ఐదువేల కోట్లు అప్పుచేసి దారిమళ్లించి వైసిపి వాళ్ళు వదిలేశారని ఆయన విమర్శించారు. ఇప్పుడు అన్నీ సరి చేస్తున్నామన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు, సిబ్బంది తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# రాజమండ్రి ప్రెస్క్లబ్ ఎన్నికల కోసం గ్రీవెన్స్ లో వినతిపత్రం సమర్పించిన వర్కింగ్ జర్నలిస్ట్ జేఏసీ


సానుకూలంగా స్పందించి విచారణ చేపడతామన్న అధికారులు


వర్కింగ్ జర్నలిస్టులందరికు న్యాయం జరిగేలా చర్యలు తీసుకునేలా కలిసి పనిచేస్తాం: జేఏసీ


త్వరలోనే కార్యాచరణ రూపుదిద్దుకునేల అడుగులు వేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ జేఏసీ

జర్నలిస్ట్ సంఘాలకు అతీతంగా జేఏసీ ఏఖాభిప్రాయంతో అందరి నిర్ణయాలతో

కలిసికట్టుగా పోరాటం చేస్తామన్న జేఏసీ నాయకులు





**రాజమహేంద్రవరం డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** రాజమహేంద్రవరం బొమ్మూరు కలెక్టరేట్ లో డివిజనల్ రెవిన్యూ అధికారి టీ. సీతారామ మూర్తికి వర్కింగ్ జర్నలిస్ట్ జేఏసీ వినతి పత్రం సమర్పించారు. సోమవారం ఉదయం గ్రీవెన్స్ లో డి ఆర్ ఓ ని కలిసి జేఏసీ నాయకులు, సభ్యులు తమ గోడు విన్నపించుకున్నారు. ఈ నేపథ్యంలో జేఏసీ ఒక వినతి పత్రం సమర్పించారు. గత ఏడు సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ లో ఎటువంటి ఎన్నికలు జరగకుండా స్తబ్దతగా ఉందని, తక్షణమే దీనిపై చర్యలు తీసుకొని ఎన్నికలు జరిపించాలని వారు కోరారు. గడిచిన ఏడు సంవత్సరాల కు సంబంధించి లావాదేవులు ఆడిట్లపై విచారణ జరిపించాలని, లావాదేవులపై పలు అవనుమానాలు ఉన్నాయని, వాటిపై విచారణ జరిపించి బహిర్గతం చేయాలని జేఏసీ సభ్యులు డిఆర్ఓ కి విన్నపించుకున్నారు. దానితోపాటుగా ప్రభుత్వమే ప్రెస్ క్లబ్ ఎన్నికల కోసం ఒక ప్రత్యేక స్పెషల్ ఆఫీసర్ నియమించాలని వారు వినతిపత్రం లో డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన డి ఆర్ ఓ సంభందిత ఐ అండ్ పి ఆర్ అధికారి డీపీ ఆర్ ఓ లక్ష్మి నారాయణ, జిల్లా కోపరేటివ్ అధికారి వేంకట రమణ కి పిర్యాదు పత్రం గురించి వివరణ అడిగారు. అందుకు స్పందించిన అధికారి గతంలో 8 నెలల క్రితం ఫిర్యాదు చేసిన పత్రంకి ఫైలు రికార్డులు అన్ని జతపరిచామని కలెక్టర్ కి నివేదించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ..అందరి వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకునేలా కలిసి పనిచేస్తామని జేఏసీ తీర్మానం చేసారు. త్వరలోనే కార్యాచరణ రూపుదిద్దుకునేల అడుగులు వేస్తామని, జర్నలిస్ట్ సంఘాలకు అతీతంగా జేఏసీ ఏఖాభిప్రాయంతో అందరి నిర్ణయాలు తో కలిసికట్టుగా పోరాటం చేస్తామని పేర్కొన్నారు.. వినతి పత్రం సమర్పించిన వారిలో వివిధ సంఘాల జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, వర్కింగ్ జర్నలిస్టులు 40 మంది పాల్గొన్నారు.

అఖండ భూమి



# మహాజన కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

– వనభోజనాల మహోత్సవ కార్యక్రమం

**సారపాక, డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** ఈ కార్యక్రమంలో ఐటిసి,పి.ఎస్.పి.డి కార్మిక కుటుంబ సభ్యులు పిల్లలు ఆహ్లాదకరమైన వాతావరణంలో పాములేరులో ఆటలు,పాటలు,డాన్సులతో హోరెత్తిన పాములేరు ...ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో నిపుణులు అయిన డాక్టర్లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు... ముఖ్య అతిథులను మహాజన కార్మిక సంక్షేమ సంఘం టీమ్ సభ్యులు కార్మిక సంక్షేమ సంఘం పుష్పగుచ్చాలతో పూల శాలువాలతో ఘనంగా సన్మానించారు.డాక్టర్ కిరణ్ కుమార్,డాక్టర్ కౌండిన్య,డాక్టర్ ఉదయ్,ఉదయ్ హాస్పిటల్ డైరెక్టర్ జ్వాలాలు పాల్గొన్నారు. డాక్టర్లు మాట్లాడుతూ... మీ ఎంకేఎస్ కమిటీకి ఎటువంటి సహాయ సహకారాలు అందించడానికి మేము సిద్ధంగా ఉన్నామని అందరూ కలిసికట్టుగా పనిచేసుకొని ఈ సంఘాన్ని క్షేత్రస్థాయిలోముందుకు తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరారు.వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న మన ఆడపడుచులకు,పిల్లలకు అమ్మానాన్నలకు,అందరికీ కూడా సూచన సలహాలు ఇస్తూ మేమున్నాము మీకు అని భుజం తట్టి ప్రోత్సహించారు అనంతరం డాక్టర్లు అందరూ కలిసి అధ్యక్షులు దేపంగి రామకృష్ణ, జనరల్ సెక్రెటరీ కోటమర్తి శ్రీనివాసరావు,చైర్మన్



దేపంగి గోపాలకృష్ణలను శాలువాలు మరియు పుష్ప గుచ్చాలతో సన్మానించి కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.దేపంగి గోపాల కృష్ణ గారు ఐటీసీ పిఎస్పీడీలో టీఎన్టీయూసీ( ఆర్ యు ).. ఆఫీస్ బేరార్ అయ్యాక టీం సభ్యులు కి 50000 రూపాయలు ఇస్తా అని మాట ఇచ్చిన దేపంగి గోపాల కృష్ణ టీం కి సభ్యులు అందరి సమక్షంలో 50000 రూపాయల చెక్ ను టీంకి అందించడం జరిగింది.అనంతరం తండ్రి సమానులు వంగూరు నరసయ్య స్ఫూర్తితో కండక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.మహజన కార్మిక సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు అధ్యక్షులు దేపంగి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కోటమర్తి శ్రీనివాసరావు,కోశాధికారులు కోటమర్తి హనుమంతు, చక్కానరసింహారావు,గౌరవ అధ్యక్షులు మిరియాల సత్యనారాయణ,మంద సత్యనారాయణ,కోటమర్తి కొండయ్య,నంద్రు నడిపి రాజు,సగ్గుర్తి ప్రసాద్,చీఫ్ సెక్రటరీ వంగూరు రమేష్,అలవాల వెంకటేశ్వర్లు, సెక్రటరీలు మిరియాల రాము,నంద్రు నరసింహారావు,చీఫ్ జాయింట్ సెక్రెటరీలు కొమ్ము కృష్ణార్జున రావు,ఇరుగు సాంబశివరావు,చీఫ్ వైస్ ప్రెసిడెంట్ లు వంగూరు నరేష్,కోటమర్తి రఘు వర్కింగ్ ప్రెసిడెంట్ కేసుపాక వెంకటేశ్వర్లు,కాళ్ల వీరభద్రం జాయింట్ సెక్రటరీలు దేపంగి నరసింహారావు,రాగ రవి,ఆర్గనైజింగ్ సెక్రటరీలు బోయల వీరభద్రం,గురుగుంట్ల రాంబాబు, కోటమర్తి కిరణ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ మరియు వెల్ఫేర్ డైరెక్టర్ మిరియాల శ్రీనివాసరావు,కమిటీ చైర్మన్ గా దేపంగి గోపాలకృష్ణలను నియమించడం జరిగింది.

# ప్రజా ప్రతినిధి పదవులను గ్రామ సమగ్ర అభివృద్ధికై పోరాట ఆయుధంగా మార్చాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జహంగీర్ పిలుపు....

**భువనగిరి డిసెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** సిపిఎం పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులు ప్రజల మద్దతుతో విజయం సాధించడం శుభ పరిణామం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో భువనగిరి మండలం లో నూతనంగా ఎన్నికైన చీమల కొండ సర్పంచ్ పల్లెర్ల అంజయ్య, రాజపురం సర్పంచ్ రాయపురం సురేష్, వార్డు సభ్యులు ఏదునూరి కళ్యాణి, నోముల జ్యోతి, ఆకుల హేమలతలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సిపిఎం అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూలీ, భూమి, ఉపాధి, సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలపై, రైతు సమస్యలపై, వ్యవసాయ కార్మికుల సమస్యలపై, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిర్వహించిన పోరాటాలను గుర్తించిన జిల్లా ప్రజలు జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా, వార్డు సభ్యులుగా





గెలిపించాలని తెలిపారు. ప్రజల మద్దతుతో గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించి, అమలు కోసం, అభివృద్ధి కోసం తగిన నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా గ్రామాలలో రోడ్లు, విద్యుత్, వీధి దీపాలు, మురుగు కాలువలు, మంచినీరు లాంటి మౌలిక సమస్యలపై కేంద్రీకరణ ఎక్కువగా ఉండాలని చెప్పారు. గ్రామాలలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పెన్షన్లు, ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) లాంటి సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా ప్రజాప్రతినిధులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ





కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా నాయకులు దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి, పురం మాజీ సర్పంచులు డాక్టర్ బొల్లెపల్లి కుమార్, గునుగుంట్ల కల్పన, ఏదునూరి హేమలత, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, కొలుపుల వివేకానంద, మండల నాయకులు కొండాపురం యాదగిరి, అనాజిపురం శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్, చీమల కొండూరు శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు, నాయకులు దయ్యాల మల్లేష్, కొత్తపల్లి పద్మ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు....

# ప్రభుత్వ హాస్పిటల్ ను వంద పడకలుగా ఏర్పాటు చేసి, ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే నిలబెట్టుకోవాలి




సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ....





**ఆలేరు డిసెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో గల ప్రభుత్వ హాస్పిటల్ ను వంద పడకల హాస్పిటల్ గా ఏర్పాటుచేసి, అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారిపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ లు మాట్లాడుతూ ఆలేరు ప్రభుత్వ హాస్పిటల్ ఈ ప్రాంత ప్రజల అవసరాలు తీర్చే స్థాయిలో లేకపోవడం బాధాకరమని అన్నారు. ఈ హాస్పిటల్ కు దగ్గరలో ఉన్నటువంటి ఇతర మండలాలు, జిల్లాల నుండి నిత్యం అనేకమంది రోగులు, వైద్య సేవల కోసం వస్తున్నారని తెలిపారు. జాతీయ రహదారి 163 కు సమీపంలో ఉండడం వలన జాతీయ రహదారిపై జరిగే రోడ్డు ప్రమాదాల బాధితులు వైద్యం కోసం హాస్పిటల్ కు వచ్చినప్పటికీ వారికి వైద్య సేవలు అందించే స్థాయిలో ఈ హాస్పిటల్ లేకపోవడం వలన ప్రాథమిక చికిత్స చేసి, జిల్లా కేంద్రానికి, హైదరాబాదుకు పంపించాల్సిన పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గుండె సంబంధిత రోగులు, పక్షవాతం వంటి విపత్కర పరిస్థితిలో గంటలోపు రోగికి అందించవలసిన గోల్డెన్ అవర్ ను ఈ ప్రాంత ప్రజలు అందుకోలేక అనేకమంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని వివరించారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆలేరు ప్రభుత్వ హాస్పిటల్లో వంద పడకల హాస్పిటల్ గా అభివృద్ధి చేసి, ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే పై ఉందని గుర్తు చేశారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గా మంత్రి స్థాయి పదవిలో ఉన్నందున వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఆలేరు ప్రభుత్వ హాస్పిటల్లో వంద పడకల హాస్పిటల్ గా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుదగాని సత్య రాజయ్య, మొరిగాడి రమేష్, నల్లమాస తులసయ్య, వడ్డేమాన్ బాలరాజు, జూకంటి పౌల్, ఘనగాని మల్లేశం, తాళ్లపల్లి గణేష్, కాసుల నరేష్, సంఘీ రాజు, యాసారపు ప్రసాద్, దండు నాగరాజు, బర్ల సిద్దులు, ఎండి అమీర్, తదితరులు పాల్గొన్నారు....

# ఆవు , గేదెలపై పెద్దపులి దాడి.. కామారెడ్డి జిల్లాలో ఘటన.. భయాందోళనలో ప్రజలు!







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలో పెద్దపులి సంచారం రైతులు, ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. అంబర్పేట శివారులో పెద్దపులి జాడను అటవీశాఖాధికారులు కనిపెట్టారు. కామారెడ్డి జిల్లా లో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. రైతులు, ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. దోమకొండ మండలంలోని అంబారిపేట శివారులో దూడలపై పెద్దపులి దాడి చేసినట్లు అక్కడి రైతులు పేర్కొన్నారు. ఇదిలా ఉంటే భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి డబుల్ బెడ్ రూం సముదాయం నుంచి మాందాపూర్ వెళ్లేదారిలో ఆకుతోట రామచంద్రం వ్యవసాయ క్షేత్రంలో మరోమారు పులి సంచారం ఆందోళనకు గురిచేసింది. సోమవారం రాత్రి ఓ ఆవుపై దాడి చేసి చంపేసినట్లు రైతులు తెలిపారు. అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.

### దూడలపై దాడిచేసి..

పెద్దపులి సంచరించిన ప్రాంతంలో ఫారెస్ట్ అధికారులు అటవీ ప్రాంతంలో ట్రాక్ కెమెరాలు ఏర్పాటు చేశారు. ట్రాక్ కెమెరాలో పెద్దపులి కదలికలు స్పష్టంగా రికార్డు అయినట్లు తెలుస్తోంది. దీంతో ఈ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు.

### ఆందోళనలో స్థానికులు..

పెద్దపులి సంచారంతో పశువుల కాపరులు, వ్యవసాయ పనులు చేసుకునే వారు పొలాల వైపు వెళ్లడానికి భయపడిపోతున్నారు. రాత్రివేళల్లో ఒంటరిగా బయటకు రావొద్దని ఫారెస్ట్ అధికారులు హెచ్చరించారు. గత జులై నెలలో రెడ్డిపేట తండా శివారులో పెద్దపులి సంచారం కలకలం రేపింది. పెద్దపులిపై విషప్రయోగం చేశారన్న ఆరోపణల నేపథ్యంలో ముగ్గురిని అరెస్టు చేసి జైలుకు కూడా తరలించారు. ఉభయ జిల్లాల అటవీశాఖ అధికారులు ఆపరేషన్ టైగర్ పేరిట పెద్దపులి కోసం జల్లెడ పట్టినా దాని జాడ కనిపించలేదు. కాగా, పెద్దపులి క్షేమంగా వేరే ప్రాంతానికి చేరి ఉంటుందని తేలడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. మళ్లీ ఐదు నెలల తర్వాత పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది.

# నిత్యావసర సరుకులు అందజేసిన సంఘమిత్ర.....







**ఆలేరు డిసెంబర్ 16.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్ పేటకు చెందిన సంగి ఎల్లయ్య నివాసం ఇటీవల విద్యుత్ ప్రమాదంలో కాలిన విషయం తెలుసుకున్న సంఘమిత్ర సేవా సంస్థ సభ్యులు మంగళవారం నాడు ఎల్లయ్య నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఒక మాసానికి సరిపడ నిత్యవసర సరుకులను ఆ సంస్థ చైర్మన్ బోట్ల సంపత్ సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా సంఘమిత్ర సేవా సమితి జిల్లా ఆర్గనైజర్ కార్యదర్శి కంతుల శంకర్ మాట్లాడుతూ, విపత్కర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు తమ సేవా సంస్థ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుళ్ల సిద్దులు, నాయకులు వడ్డెమన్ నరేందర్, కుండే సంపత్, సంగి మైసయ్య, దొంతుల ఎల్లేష్, బీదని కొమ్మురయ్య, వస్పరి స్వామి, బాలస్వామి, , పల్లె మహేష్, రాయపురం సుధాకర్, ఎల్లయ్య కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.....

# స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన సర్పంచ్ కు ఘన సన్మానం

**ములకలపల్లి, డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పాత గంగారం గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన విద్యావంతుడు సోడే చైతన్యకు అభినందనలు తెలియజేస్తూ సాల్వతో సత్కరించిన జిఎస్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు



అరేం ప్రశాంత్,కాకా శివశంకర్ ప్రసాద్.ఈ సందర్భంగా విద్యావంతుడైన సోడే చైతన్య స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందడం హర్షణీనియం.పీసా చట్టాన్నికి అనుగుణంగా గ్రామపంచాయతీలో ప్రతి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చే విధంగా గ్రామ అభివృద్ధి గ్రామ సమస్యలు లక్ష్యంగా పనిచేసే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# 20 మార్లు రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న జన సైనికుడు టీ స్టాల్ శివ..




**యానాం డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** రక్తదానం చేయండి ప్రాణదాతలుకండి, మీరక్తదానం ఒకరికి కొత్త జీవితాన్నిస్తుంది, ఒకచుక్కరక్తం ఒక ప్రాణం,మీరక్తదానం మరొకరి జీవితంలో వెలుగు నింపుతుంది, రక్తదానం మానవత్వానికి నిదర్శనం ఎన్నో కుటుంబాలకు సంతోషాన్నిస్తుంది, ప్రతీరక్తదానం ఒక ప్రాణాన్ని కాపాడుతుంది, రక్తదానం చేయండి సమాజానికి సేవ చేయండి ప్రాణం కాపాడండి అనే స్ఫూర్తితో యానం బైపాస్ సుంకరపాలెం జంక్షన్ లో ఉన్న శివ టీస్టాల్ అధినేత మరియు జనసైనికుడు అడబాల శివ ముందంజులో ఉంటారని చెప్పుకోవచ్చు.. సుంకరపాలెం ఎం.డి పేటకు చెందిన ఎస్. ధనలక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. అయితే వైద్యులు అత్యవసరంగా రక్తం ఎక్కించాలని సూచించడంతో వారు దాతల కోసం ఎదురుచూశారు విషయం తెలుసుకున్న శివ తక్షణమే స్పందించి కాకినాడ ప్రభుత్వాసుపత్రికి స్వయంగావెళ్లి తన రక్తాన్నిఅందించి మానవత్వం చాటిన శివ..ఈ సందర్భంగా రక్తదాత శివకు బాధితకుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..

# తూర్పుగోదావరి జిల్లాలో రాత్రంతా డ్రోన్ లతో ప్రత్యేక నిఘా ఏర్పాటు

తూర్పుగోదావరి జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు రాత్రంతా డ్రోన్ లతో ప్రత్యేక నిఘా ఏర్పాటు.





**రాజమహేంద్రవరం డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** రాత్రి సమయంలో జిల్లాలో అసాంఘిక శక్తులను, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేయాలని లక్ష్యంగా డ్రోన్ కెమెరాలతో క్షేత్రస్థాయిలో జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్., గారి ఆదేశాల మేరకు జిల్లా అంతట ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో నిర్మానుష్యమైన ప్రదేశాలలో బహిరంగంగా మద్యం సేవించడం ,గంజాయి సేవించడం,పేకాట, ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్, జూదం తదితర నేరాల పై ప్రతిరోజు రాత్రి సమయాలలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రత్యేకంగా పాడుపడిపోయిన ఇల్లు, అపార్ట్మెంట్ల మీద, నివాస గృహాల పై డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించడం జరుగుతుంది.

# పేటీఎం, యూపీఐ నుండి పిఎఫ్ నగదు తీసుకోవచ్చు....

కేంద్రమంత్రి వెల్లడి...



**న్యూఢిల్లీ డిసెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** 2026 మార్చి లోపు ఈపిఎఫ్ ఖాతాదారులు తమ నగదును ఏటీఎం, యూపీఐ విత్ డ్రా చేసుకునే అవకాశం అందుబాటులోకి తెస్తామని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మాన్ సుక్ మాండవియా చెప్పారు. కారణం చెప్పకుండానే 75% వరకు పిఎఫ్ తీసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామని అన్నారు. ఆ డబ్బు మీది, అందుకే మీ అవసరాల కోసం విత్డ్రా చేసుకునే వెసులుబాటు తీసుకువస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు ఉన్న కఠినమైన నిబంధనలను సులభతరం చేస్తున్నామని తెలిపారు. ఈపీఎఫ్ ఖాతాకు బ్యాంకు అనుసంధానం చేసుకుంటే డెబిట్ కార్డు, ఏటీఎం కార్డుల నుండి తీసుకునే అవకాశం కల్పిస్తామని అన్నారు. ఈ ప్రయోజనం ద్వారా ఈపీఎఫ్ ఖాతాదారులకు తమ అవసరాల కోసం వినియోగించుకునే సదుపాయం ఉంటుందని చెప్పారు....

# అయ్యప్ప మాలదారులకు బిక్ష ఏర్పాటు చేసిన ముస్లిం కుటుంబం....

**రాజపేట డిసెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** అయ్యప్ప మాల ధరించిన భక్తులకు భిక్ష (భోజనం) ఏర్పాటుచేసి మతసామరస్యానికి అతీతంగా నిలిచిన ముస్లిం కుటుంబం. వివరాలలోకి వెళ్తే యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని దూది వెంకటాపురం గ్రామంలో అయ్యప్ప స్వాములకు మంగళవారం నాడు ఐదవ వార్డు సభ్యురాలు మహమ్మద్ రేష్మ అక్బర్ ఆలీ భిక్ష (భోజనం) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధార భక్తులు స్త్రీ స్వామియే శరణు ఘోషతో కార్యక్రమంలో పాల్గొన్నారు. మహమ్మద్ రేష్మ అక్బర్ ఆలీ చేసిన పని మతసామరస్యానికి ప్రత్యేకగా నిలుస్తుందని కొనియాడారు. ఇలాంటి పనులను చేపట్టడం గ్రామ ప్రజలు హర్షించారు....



# తల్లిదండ్రులను పట్టించుకొని వారిపై చట్టపరమైన చర్యలు



**హైదరాబాద్ డిసెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** తల్లిదండ్రులను పట్టించుకొని పిల్లలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ పోలీసులు కమిషనర్ విసి సజ్జనార్ హెచ్చరించారు. మంగళవారం నాడు ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తల్లితండ్రుల బాగోగులు చూడడం బిడ్డలుగా మన బాధ్యత అని గుర్తు చేశారు. మన తల్లితండ్రులు వారి జీవితాలను పణంగా పెట్టి మనల్ని ప్రయోజకులుగా తీర్చి దిద్దడం కోసం చేసిన కృషిని వివరించారు. అలాంటి వారిని మనం నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తల్లిదండ్రులకు పోలీసు శాఖ నిరంతరం అండదండగా ఉంటుందని హామీ ఇచ్చారు...

# నూతన సర్పంచును సన్మానించిన కూళ్ల...

జనగామ జిల్లా ధర్మసాగర్ మండలంలోని నరసింగరావుపల్లి గ్రామ నూతన సర్పంచుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఈ యాద శోభ కుమారస్వామి దంపతులను మంగళవారం నాడు ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్పేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కూళ్ల సిద్ధులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి, గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి కి చెందిన సీనియర్ జర్నలిస్టు కొలుపు రవి, తదితరులు పాల్గొన్నారు....



# రోజు రోజుకు పెరుగుతున్న రాష్ట్ర అప్పు...





**హైదరాబాద్ డిసెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రం అప్పు మొత్తం 4,42,297 కోట్లకు చేరినట్లు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా తాజాగా ప్రకటించింది. 2024లో 3.93 లక్షల కోట్లు అప్పు కాగా, 2025 మార్చి నాటికి మరో 50 వేల కోట్ల రూపాయల అప్పు పెరిగిందని ఆర్బిఐ అధికారులు తెలిపారు. ఇందులో రాష్ట్ర అభివృద్ధి కోసం రుణంగా 3.58 లక్షల కోట్లు ఉండగా, పవర్ బాండ్ల రూపంలో 7100 కోట్ల రూపాయలు, ఎన్ఎస్ఎస్ఎఫ్ నుండి 3334 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం రుణంగా తీసరుణంగా తీసుకుంది. నాబార్డ్ నుండి 5390 కోట్ల రూపాయలు అప్పుగా తీసుకోగా, బ్యాంకుల నుండి 3000 కోట్ల రూపాయలు రుణంగా తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం నుండి 14,727 కోట్ల రూపాయలను అప్పుగా తీసుకుంది. పిఎఫ్ నుండి 16,700 రూపాయలను క్రుణంగా తీసుకోవడం జరిగిందని ప్రకటించింది...

# సిపిఎం పార్టీకి రాజీనామా చేసిన మంగ....



**ఆలేరు డిసెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు ఆ పార్టీకి రాజీనామా చేశారు. మంగళవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా సీపీఎం పార్టీలో పనిచేసిన నేను పార్టీని కష్టకాలంలో పెద్ద దిక్కుగా నిలిచి, వివిధ రాజకీయ పార్టీల దాడులను ఎదుర్కొని పరికోసం పని చేస్తూ, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, అంచెలంచెలుగా ఎదిగి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎదిగానని తెలిపారు. జిల్లాల పునర్విభజన అనంతరం జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన జహంగీర్ అవలంబిస్తున్న ఒంటెద్దు పోకడలు, గ్రూప్ రాజకీయాలకు విసుగు చెందానని అన్నారు. నాపై వ్యక్తి గత కక్షలతో నాకు ఎలాంటి పదవులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా కార్యదర్శి చేస్తున్న గ్రూప్ రాజకీయాల వలన సిపిఎం పార్టీ నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేను కాపాడుకున్న పార్టీ నుండి నన్ను దూరం చేసేందుకు చేస్తున్న విధానాలకు విసుగు చెంది తప్పని సరి పరిస్తితులలో పార్టీకి దూరం కావాల్సి రావడం బాధాకరమే అయిన తప్పని సరి పరిస్థితులలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. తన రాజకీయ భవిష్యత్తును త్వరలో తీసుకుంటానని తెలిపారు.....

# తుంకుంట ఉప సర్పంచ్ గా బాలు ఎన్నిక....



**బొమ్మలరామారం డిసెంబర్ 16.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని తుంకుంట గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బాలును వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో నన్ను ఎన్నుకున్న వార్డు సభ్యులకు, గ్రామ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు...


# వైద్యులు మందుల చీటీలపై రాసే రాత అర్థం కావడం లేదా?.. ఇకపై ఆ ఇబ్బంది లేదు..!

వైద్యుల ప్రిస్క్రిప్షన్లపై జాతీయ వైద్య కమిషన్ కీలక ఆదేశాలు

చేతిరాత స్పష్టంగా, అర్థమయ్యేలా ఉండాలని సూచన

పర్యవేక్షణకు ప్రత్యేక సబ్-కమిటీ ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు

జనరిక్ పేర్లతోనే మందులు రాయడం తప్పనిసరి




**డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** వైద్యులు రాసే ప్రిస్క్రిప్షన్లు (మందుల చీటీలు) స్పష్టంగా, చదవడానికి వీలుగా ఉండాలని జాతీయ వైద్య కమిషన్ (%చీవీజ%) స్పష్టం చేసింది. ఈ నిబంధనల అమలును పర్యవేక్షించేందుకు ప్రతి వైద్య కళాశాలలో ఒక ప్రత్యేక సబ్-కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. పంజాబ్, హర్యానా హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తాజాగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. స్పష్టమైన ప్రిస్క్రిప్షన్ అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రజల ఆరోగ్య హక్కులో అంతర్భాగమని హైకోర్టు తన తీర్పులో పేర్కొన్న విషయాన్ని ఎన్ఎంసీ గుర్తు చేసింది. ఈ నేపథ్యంలో ప్రతి మెడికల్ కాలేజీలోని డ్రగ్స్ అండ్ థెరప్యూటిక్స్ కమిటీ (డీటీసీ) కింద ఒక సబ్-కమిటీని ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ కమిటీ ప్రిస్క్రిప్షన్లను క్రమం తప్పకుండా సమీక్షిస్తుంది. వైద్యులు మందులు రాసే పద్ధతులను పరిశీలించి, నిబంధనల ఉల్లంఘనలను గుర్తిస్తుంది. వాటిని సరిదిద్దడానికి అవసరమైన చర్యలను సిఫార్సు చేస్తుంది.

# ఇడికూడ గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తా మునుగోడు శాసనసభ్యులు...!

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఎమ్మెల్యేను కలిసిన నూతన సర్పంచ్ రమాదేవి



**చండూరు మండలం డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** చండూరు మండలం ఇడికూడ గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన పాల్వాయి రమాదేవి శ్రవణ్ కుమార్ రెడ్డి దంపతులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగో పాల్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికల్లో పాల్వాయి రమాదేవి, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఆమె ఎమ్మెల్యేను కలిసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరగా అభివృద్ధికి తన సహకారం ఎప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి శంతన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# వృద్ధురాలి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన నూతన సర్పంచ్....



**రాజపేట డిసెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని పుట్టగూడెం తండా గ్రామ పంచాయతీకి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన భూక్య చినిబాయ్ వృద్ధాప్యంలో మరణించిన విషయం తెలుసుకున్న నూతనంగా ఎన్నికైన సర్పంచ్, డిసిసి ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్ ఆర్థిక సహాయాన్ని అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ గా బాధ్యతలు అప్పగించిన గ్రామస్తుల బరువు బాధ్యతలు తనపై మరింతగా పెరిగాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బద్రి దేవుల నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ, నాయకులు రమేష్ నాయక్, వార్డు సభ్యులు భీమా నాయక్, హచ్చయ్య నాయక్, మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

# సర్పంచ్ ఉజ్జిని ఉషా-అనిల్ రావు ను సన్మానించిన : మాజీమంత్రి హరీష్ రావు...!



**చండూరు మండలం డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** చండూరు మండలం గుండ్రేపల్లి గ్రామపంచాయతీ సర్పంచిగా బిఆర్ఎస్ పార్టీ నుండి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఉజ్జిని ఉషా-అనిల్ రావు సోమవారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా తన్నీరు హరీష్ రావు అనిల్ రావును శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే యువ సర్పంచిగా గెలుపొందిన ఉషా-అనిల్ రావు ను పొగుడుతూ అంచెలంచలుగా ఎదిగి ప్రజలకు అందుబాటులో ఉండి వారి మన్ననలు పొందాలని హరీష్ రావు ఆయనని అభినందించారు. ఈ సందర్భంగా ఉషా-అనిల్ రావు మాట్లాడుతూ. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావు వారి స్ఫూర్తితో బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో దీక్షపుని ప్రజల మధ్యనే ఉంటూ వారి సాధక, బాధకాలు తెలుసుకుంటూ ప్రజలతో మమేకమైనందుకు నాకు ఈ సర్పంచ్ పదవిని ఇచ్చారు. అదే స్ఫూర్తితో గ్రామం సమస్యలపై సర్పంచ్ గా తన బాధ్యతలు నిర్వహిస్తానని ఆయన ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు...

# మూడవ విడత ఎన్నికలకు సర్వం సిద్ధం ...

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి బస్సుల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరులుతున్న ఎన్నికల సామాగ్రి ని దగ్గరుండి పరిశీలించిన కలెక్టర్

పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

పోలింగ్ శాతం రిపోర్ట్ సమయానుసారంగా ఎప్పటికప్పుడు అందించాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్.






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** బాన్సువాడ, బిచ్కుంద, జుక్కల్ మండలాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన. 2వ సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికలలో భాగంగా రేపు బుధవారం 17వ తేదీన నిర్వహించే మూడవ విడత ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలకు సిబ్బందితో పాటు ఎన్నికల సామాగ్రి బస్సుల ద్వారా తరలించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని , ఏమైన సమస్యలు ఎదురైతే తక్షణమే ఉన్నతాధికారులకు తెలియజేయాలని అన్నారు. బాన్సువాడ నియోజకవర్గం లోని బాన్సువాడ మండలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, బిచ్కుంద మండలం, జుక్కల్ మండలాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు, సిబ్బంది తమకు ఇచ్చిన పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో చూసుకోవాలని, ఆయా గ్రామ పంచాయతీ లలోని పోలింగ్ స్టేషన్లకు చేరుకున్న తర్వాత పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును తమ వద్ద ఉంచుకోవాలన్నారు. రిజర్వ్ కౌంటర్లో ఎంతమంది అధికారులు రిపోర్టు చేసారో పరిశీలించి, అవసరమైన గ్రామ పంచాయితీలలో వారు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. స్పెషల్ కౌంటర్లో బ్యాలెట్ పేపర్స్ తో పాటు పోలింగ్ కు అవసరమైన వివిధ ఫారాలను, కవర్లను, ఇతర సామాగ్రిని సరిచూసుకోవాలి, పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ చేశాక రూట్ వారీగా సంబంధిత గ్రామ పంచాయతీలకు పోలింగ్ మెటీరియల్ తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సహకరిస్తారన్నారు. ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని బుధవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ విదిం నిర్వహించే అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలకు వాహనాల్లో తరలి వెళ్లే సమయం నుంచి కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసి తిరిగి రిసెప్షన్ కేంద్రానికి వచ్చేవరకు అవసరమైన పోలీస్ బందోబస్తు నియమించినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, సీఈఓ చందర్ ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతే కార్మిక వర్గానికి ఆయుధం, పోరాటమే మార్గం....



**ఆలేరు డిసెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** ఉరుములు, మెరుపులే కాదు, చదివానతోపాటు పిడుగులు కార్మిక వర్గంపై మిస్సైల్స్ లా తీసుకొస్తున్నాయి. దాక్కునే చోటే లేదు, తప్పుకునే మార్గం అసలే లేదు. వీర తిలకం దిద్దే వారెవరు లేరు, ఆడ, మగ చంకలో తుపాకుల్లో పుట్టిన పాలస్తీనా వారిలా పిల్ల, జెల్లా, ముసలి, ముతక తామెత్తగలిగే కత్తులు, కటార్లు పట్టుకుని రణరంగంలో ఉన్నారు. శత్రువు వేయి తలల విషయనాగు, కార్పొరేట్ల సేవ కోసం మతాన్ని అవలీలగా వాడుకునే పాలకవర్గం. లేబర్ కోడ్లకు మనుధర్మం, సుఖ నీతి వంటి మారణాయుధాలను తొడిగారు. దానికి శ్రమశక్తి నీతి 2025 అని ముద్దుగా నామకరణం చేశారు. ఈ నేపథ్యంలో కార్మిక వర్గాన్ని ఏకతాటిపైకి నిలబెట్టే కర్తవ్యాన్ని కార్మిక సంఘాలు తలెత్తుకోవాలి. అందులో భాగంగానే మెదక్ పట్టణంలో డిసెంబర్ 7 నుండి 9 వరకు జరిగిన సీఐటీయూ రాష్ట్ర ఐదవ మహాసభ ఈ కర్తవ్యా సాధనకై పునరంకితమయింది. కార్మిక వర్గానికి దశ దిశ నిర్దేశం చేసింది. ప్రపంచవ్యాప్తంగా హిరోగమన శక్తులు పై చేయి సాధిస్తున్న ప్రస్తుత తరుణంలో మతోన్మాదమే ప్రధాన ఆయుధంగా మోడీ సర్కార్ 2024లో మూడోసారి అధికార పగ్గాలు చేపట్టింది. మనం, వారి రాజకీయాలను అందెలమెక్కించాము. రాజకీయాలకు, కార్మికు ఉద్యమంపై దాడికి ఉన్న ప్రత్యక్ష సంబంధం నేడు మనదేశంలో గతంలో ఎప్పుడు లేనంతగా స్పష్టంగా కనబడుతోంది. దీన్ని కార్మికులకు అర్థం చేయడంలో సిఐటియు శ్రేణులు వెనకాడ రాదని రాష్ట్ర మహాసభ సూచించింది. బీహార్ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి గెలుపుతో మోడీ సర్కార్ మరింత పైశాచికంగా కార్మికులపై విరుచుకుపడడానికి దారితీసింది అనేది సుస్పష్టం. దాదాపు ఐదేళ్లు కార్మిక ఉద్యమం ఎదురు తిరుగుతుందని వెనక్కి తగ్గిన మోడీ ప్రభుత్వం బీహార్ విజయంతో రెచ్చిపోయి లేబర్ కోడ్లను చట్టబద్ధం చేసేసింది. నేడు వర్గ పాలన దేశంలో మరింత స్పష్టమవుతుంది. లేబర్ కోడ్లపై ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ ఏ మాత్రం స్పందించలేదు. ఎనిమిది గంటల పని దినాన్ని అపహాస్యం చేస్తూ కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు జీవోలు ఇస్తున్నాయి. ప్రధాని మోడీ సూటు లక్షల ఖరీదు చేస్తుందని (సూటుబూటు సర్కార్) అంటూ ధ్వజమెత్తే కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీకి లేబర్ కోడ్ల అసలు సమస్య కాదన్నట్లు వ్యవహరిస్తున్నారు. పని గంటలపై దాడికి తెగబడ్డ వారు మే డే పై దాడి చేయకుండా ఆగుతారా అనేది అనుమానమే. ఇన్ఫోసిస్ నారాయణమూర్తి, ఎల్ అండ్టి సుబ్రహ్మణ్యంల వ్యవహారం అనుకుంటే పొరపాటే. 2026 కి తెలంగాణ ప్రభుత్వం విడుదల చేస్తున్న జాతీయ పండుగ తినాల లిస్టులో నుండి మేడే ఎగిరిపోయింది. నేను నీ బడిలోనే చదువుకున్నాను అని రేవంత్ రెడ్డి తన పాత జీవితాన్ని గుర్తు చేసుకున్న ఫలితమా ఈ విధానం అనేది 1000 డాలర్ల ప్రశ్నగా మిగిలిపోతుంది. గతంలో త్రిపురలో బిజెపి ప్రభుత్వం మేడిని సెలవు దినంగా తొలగించిన విషయాన్ని దేశంలోని ఎంతమంది ప్రజలకు తెలుసు చెప్పగలమా. మేడిపై దాడుంటే యావత్ కార్మికు ఉద్యమంపై దాడిగా కార్మిక వర్గం చూడాలి. మే డే పై దాడి అంటే ఎర్ర జెండా వారసత్వం పై దాడిగా అభివర్ణించాలి. ఆ నెత్తుటి చారలు కార్మికుల పుట్టుమచ్చలు. అవి చెరిపితే చెరిగిపోవు. ఈ విషయాన్ని నారాయణమూర్తికి, రేవంత్ రెడ్డికి, మోడీకి జ్ఞాపకం చేయాలనుకుంది తెలంగాణ రాష్ట్ర సీఐటీయు ఐదవ మహాసభ. పోరాడుతూ, ఉద్యమిస్తూ, రవ్వంత సేద దేవి, రీఛార్జ్ అయి, పోరాటాలలో తలమునకలై నిర్మించుకున్న ఉద్యమం గత మూడేళ్ల కాలంలో విస్తరించింది. కార్యకర్తల సంఖ్య పెరిగింది. సభ్యత్వం మూడు లక్షల దాటింది. రాష్ట్రంలోని 612 మండలాలకు గాను 519 మండలాల్లో మండల సమన్వయ కమిటీలు ఏర్పడ్డాయి. తాజాగా నాచారంలోని షాహి ఎక్స్పోర్టులో 1600 మంది మహిళా కార్మికుల స్పాంటేనియస్ సమ్మెతో సహా, ఈ మూడేళ్ల కాలంలో ప్రతి జిల్లాలో, ప్రతి రంగంలో జరిగిన సమ్మెల్లో సీఐటీయూ కార్యకర్తల పాత్ర గణనీయంగా ఉంది. 2024లో సెక్టోరల్ సమ్మెలో, 2025 జూలై 9 సార్వత్రిక సమ్మెలో మండల సమన్వయ కమిటీ నుండి రాష్ట్ర కమిటీ వరకు నాయకత్వం తమ శక్తి కులదీ క్యాంపెయిన్ నిర్వహించారు. రెండు మినహా అన్ని జిల్లాలు స్థానిక యూనియన్ల రిజిస్ట్రేషన్ చేయించడంలో విజయవంతమయ్యాయి. మెదక్ జిల్లాలోని మొత్తం 492 గ్రామపంచాయతీ రకాలు 45 రోజులలో 492 గ్రామపంచాయతీలలో వివిధ యూనియన్లతో గ్రామ సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశారు. అభి నిధి సేకరణలో నిమగ్నమైన కార్యకర్తలు చేయగలగడం రాష్ట్రానికి కొత్త అనుభవాన్ని ఇచ్చింది. అన్ని గ్రామాలకు మన వర్కర్ చందాలు చేర్పించడం మరో అనుభవంగా మిగిలింది. మొత్తం ఎనిమిది మంది సిఐటియు పూర్తి కాలం కార్యకర్తలు, ఒక వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్త ఈ పనిని పూర్తి చేశారు. అన్ని జిల్లాల్లో గ్రామ కమిటీలు వేయచ్చని కార్మిక, కర్షక ఐక్యతకు, వివిధ క్యాంపెయిన్లు ముందుకు పోవడానికి ఈ గ్రామ సమన్వయ కమిటీలు ఉపయోగపడతాయని రాష్ట్రానికి నూతన అనుభవాన్ని ఇచ్చింది మెతుకు సీమ. భవిష్యత్తు నాయకత్వానికి కొదవ లేకుండా పెరుగుతున్న పెట్టుబడిదారీ విధానాన్ని రీతిగా తెలుసుకోవాలి అంటే తయారీ రంగంపై ముఖ్యంగా భారీ, మధ్యతరహా పరిశ్రమలపై కేంద్రీకరణ కీలక కర్తవెంక పెట్టుకుని నాయకత్వం కృషి చేస్తుంది. రాష్ట్రంలో గుర్తించిన 63 క్లస్టర్ల గాను 55 పారిశ్రామిక కష్టాలకు బాధ్యులు ఉన్నారు. 150 పరిశ్రమల్లో సిఐటి అనుబంధ సంఘాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ కష్టాలలో కాంట్రాక్టు కార్మికులపై కేంద్రీకరించాలన్న నిర్ణయం ముఖ్యం. శాశ్వత కార్మికుల యూనియన్ల కన్నా అన్ని పరాక్రమంలో కాంట్రాక్టు కార్మికులకు విడిగా యూనియన్లు రిజిస్ట్రేషన్ చేయించి, పోరాడాలన్న నిర్ణయం మంచి ఫలితాలు ఇచ్చింది. అత్యాధునిక పరిశ్రమలపై ప్రత్యేక కేంద్రీకరణ చేసింది. అన్ని జిల్లాలు, రాష్ట్ర వ్యాప్త రంగాలు భవిష్యత్తు నాయకత్వానికి కొదవ లేకుండా 30 ఏళ్ల లోపు ఉండే జీవ కార్మికులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నారు. అసంఘటిత రంగంలో కూడా కమిటీల దృష్టి చెదిరిపోకుండా, నాలుగు రంగాల నించుకుంది నాలుగు రంగాలను ఎంచుకుంది. భవన నిర్మాణం, హమాలి, ప్రైవేటు ట్రాన్స్పోర్ట్, బీడీ రంగాలపై ప్రత్యేక కేంద్రీకరణ వల్ల మంచి ఫలితాలు వచ్చాయని మహాసభ అభిప్రాయపడింది. కార్యకర్తలే అన్ని నిర్ణయిస్తారు అన్న స్టాలిన్ సూక్తికి అనుకూలంగా గత దశాబ్దాలలాగే కేంద్రీకరణ సాగింది. కార్మిక రంగ కార్యకర్తలకు, ప్రత్యేక శిక్షణ అవసరం, కార్మిక యూనియన్ నైపుణ్యం, యాజమాన్యంతో మాట్లాడడం, పోట్లాడమే కాదు, కార్మిక శాఖ అధికారులతో ఒప్పందం చేయడంతో పాటు కార్మిక సంఘాలను ప్రజా తంత్రహితంగా నడపడం కీలకంగా తెలిసి ఉండాలి. కార్మిక సంఘాలకు ప్రత్యేక బాధ్యత వహించకుండా ఇవన్నీ పట్టుబడువు ఎందుకు తగిన రాజకీయ శిక్షణ తక్షణ అవసరంగా మహాసభ సూచించింది.....

# 20న దోమకొండ సర్పంచ్ ప్రమాణ స్వీకార బాధ్యతలు చేపట్టే కార్యక్రమానికి హాజరు కావాలి...!

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ని కలసి పుష్పగుచ్చం అందజేసిన దోమకొండ సర్పంచ్ ఐరేణి నరసయ్య..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండలో ఈనెల 20న సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేయుచున్న సందర్భంగా ఈ ప్రమాణ స్వీకారానికి హాజరుకావాలని కోరుతూ మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి, రాష్ట్ర నాయకులు ఇలియాస్ కి పుష్పగుచ్చం అందజేసి విన్నవించారు. దోమకొండ గడికోట వారసులు కామినేని శోభన, అనిల్ కుమార్ ,మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు ప్రమాణ శ్రీకారోత్సవ కార్యక్రమానికి హాజరవుతామని ఐరేని నర్సయ్య చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, బత్తిని సిద్ధ రాములు, బుర్రి లింగం, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్‌తో ఢీకొట్టి హత్యాయత్నం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు.

- ట్రాక్టర్ స్వాధీనం, నిందితుడి అరెస్టు రిమాండ్ కు తరలింపు.




**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం సోమార్ పేట్ గ్రామంలో పంచాయతీ ఎన్నికల అనంతరం చోటుచేసుకున్న ఘటనపై ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఎన్నికల్లో ఓడిన అభ్యర్థి బిట్ల బాలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ప్రత్యర్థి వర్గానికి చెందిన కురుమ చిరంజీవి ట్రాక్టర్‌తో పిర్యాది మరియు అతనితోపాటు అక్కడ ఉన్న వ్యక్తులపైకి తీసుక వచ్చి హత్యాయత్నానికి ప్రయత్నించగ గంజి భారతి, బండమీద బాలమణులకు తీవ్ర గాయాలు కాగా, పద్మ సత్తవ్వ, తోట శారద, గంజి అద్విత్ లు ,పిర్యాది గాయపడ్డారు. ఈ ఘటనపై ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో కేసు నం.234/2025 కింద బి.ఎన్.ఎస్ సెక్షన్లు 109, 351(రెండు) ఆర్ డబ్ల్యు మూడు(5) ప్రకారం కేసు నమోదు చేసి నిందితుడు అగు కురుమ చిరంజీవిని సోమవారం నాడు అరెస్టు చేసి అదే రోజున రిమాండ్ కు తరలించడం జరిగింది. హత్యాయత్నానికి ఉపయోగించిన ట్రాక్టర్‌ను కూడా సీజ్ చేయడం జరిగింది.

# వార్డు సభ్యునిగా గెలుపొందిన కార్మిక సంఘం నాయకుడిని సన్మానించిన కార్మికులు....




**ఆలేరు డిసెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామం శివారులో గల గౌతమి ఎక్స్ ప్లోజివ్స్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్న కంతి బాలరాజు డిసెంబర్ 11న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో శారాజిపేట గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఏడో వార్డు అభ్యర్థిగా విజయం సాధించడానికి హర్షిస్తూ, మంగళవారం నాడు సిఐటియు నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలరాజు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యునిగా ఎన్నికై గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషిచేసిన ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ కంతి మధు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సహకారంతో వార్డు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు అయోధ్య, ఎగ్గిడి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు...

# కూతురి జన్మదినం సందర్భంగా అయ్యప్ప మాలదారులకు భిక్ష ఏర్పాటు చేసిన మిట్టపల్లి....





**ఆలేరు డిసెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన మిట్టపల్లి విజయ్ కుమార్ గౌడ్ తన కుమార్తె యామిని జన్మదినం సందర్భంగా అయ్యప్ప స్వామి మాలదారులకు, అయ్యప్ప స్వామి దేవాలయంలో భిక్ష (అన్న ప్రసాదం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. అయ్యప్ప మాలదారులు యామిని మరిన్ని జన్మదినాలు ఘనంగా జరుపుకోవాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాములు యాదవ్, సిద్ధ గొని తరుణ్ కుమార్ గౌడ్, బిసి రాష్ట్ర నాయకులు మొరిగాడి ఉపేందర్ గౌడ్, జూలకంటి బబురు గౌడ్, భత్తిని నరసింహ గౌడ్, ఏడుకొండలు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, జీడి నవీన్ గౌడ్, వగ్గు చంద్రశేఖర్, పిట్ట భాస్కర్ నేత, గంగ శేఖర్, భూపాల్ యాదవ్, రఘునాథ్ రావు, తిరుపతి, సీనియర్ పాత్రికేయులు గడ్డమీది బాల్రాజ్ గౌడ్, బాల్ రెడ్డి, శంకరన్న, సాక్షి శ్రీనివాస్, చంద్రమౌళి, యశ్వంత్ గౌడ్, నిఖిల్ గౌడ్, యామిని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# రీ సర్వే ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలి




జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

**కర్నూలు, డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్) :** జిల్లాలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను పూర్తిస్థాయిలో ఎలాంటి లోపాలు లేకుండా నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని , అదే విధంగా భూములకు సంబంధించిన మ్యుటేషన్ దరఖాస్తులను పెండింగ్ ఉండకుండా సకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రీ సర్వే, మ్యుటేషన్ తదితర అంశాల పై జాయింట్ కలెక్టర్ ఆర్డీవోలతో, తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే పైలట్ ప్రాజెక్ట్ మొదటి దశలో జిల్లాలో ఎంపికైన 25 గ్రామాల్లో క్లరికల్ సవరణలను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా నిర్ణీత కాలవ్యవధి లోపు పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత తహశీల్దార్లను ఆదేశించారు. రెండవ దశలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన 24 గ్రామాల్లో మ్యుటేషన్ ప్రక్రియను పూర్తిచేసి, ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మ్యుటేషన్‌లో పెండింగ్ లేకుండా ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి తుది ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. మూడవ దశలో ప్రారంభమైన 32 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియలో భాగంగా జీ.టి (గ్రౌండ్ ట్రూతింగ్) పూర్తిచేయడం తదితర ప్రక్రియలను ప్రభుత్వం నిర్ణయించిన గడువు లోపల పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత తహశీల్దార్లు, ఆర్డీవోలను ఆదేశించారు. రీ%-%సర్వే, మ్యుటేషన్ ప్రక్రియల పురోగతిపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని, తరచుగా తనిఖీలు నిర్వహించి నివేదికలను అందజేయాలని జేసీ ఆదేశించారు. రీ సర్వే ప్రక్రియ ప్రజల భూమి హక్కులకు అత్యంత కీలకమని, అందువల్ల ప్రతి దశను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, ఫలితాలు సాధించాలని సూచించారు.. ఎక్కడైనా నిర్లక్ష్యం, ఆలస్యం లేదా తప్పిదాలు చోటుచేసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి రీ సర్వే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని జేసీ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ, ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉపాధ్యాయుల క్రీడా ప్రతిభకు ఎమ్మెల్యే ప్రశంసలు







**డోన్, డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్) :** డోన్ పట్టణ సమీపంలోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం నందు నిర్వహించిన డోన్ డివిజన్ స్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయుల క్రీడా ఎంపిక పోటీలకు డోన్ శాసనసభ్యుల కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పురుష ఉపాధ్యాయుల కోసం క్రికెట్, మహిళా ఉపాధ్యాయుల కోసం త్రోబాల్ విభాగాల్లో ఎంపికలు నిర్వహించగా, ఉత్సాహంగా పాల్గొన్న ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించారు. క్రీడా పోటీలను ప్రత్యక్షంగా వీక్షించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యా రంగంలోనే కాకుండా క్రీడా రంగంలో కూడా చురుకుగా పాల్గొనడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. శారీరక దారుఢ్యం, జట్టు స్ఫూర్తి, క్రీడా స్ఫూర్తి వంటి విలువలు ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థుల్లోనూ మరింతగా పెంపొందుతాయని అన్నారు. ఉపాధ్యాయులు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉన్నప్పుడే విద్యార్థులకు ఉత్తమ మార్గనిర్దేశం చేయగలరని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం ఇలాంటి క్రీడా కార్యక్రమాలను మరింత విస్తృతంగా, నియమితంగా నిర్వహించే దిశగా తన పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. భవిష్యత్తులో క్రీడా వసతుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయుల్లో ఐక్యత, పరస్పర స్నేహం మరింత బలపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రోడ్డు పన్ను లేకుండా బస్సు ప్రయాణం.. రూ.4.42 లక్షల జరిమానా విధింపు




**డోన్, డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్) :** నాగాలాండ్‌కు చెందిన ధనుంజయ ట్రావెల్స్‌కు సంబంధించిన బస్సు (నంబర్: ఎన్.ఎల్ 01%డీ%6577) కోయంబతూరు నుంచి హైదరాబాద్‌కు ప్రయాణికులతో వెళుతుండగా డోన్ పరిధిలో మోటారు వాహన శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బస్సును ఆపి రికార్డులను పరిశీలించగా, రోడ్డు పన్ను చెల్లించకుండానే ప్రయాణం చేస్తున్నట్లు గుర్తించారు. ఈ ఉల్లంఘనకు సంబంధించి నిబంధనల ప్రకారం బస్సుపై మొత్తం రూ.4,42,500/- (నాలుగు లక్షల నలభై రెండు వేల అయిదువందల రూపాయలు) జరిమానా విధించినట్లు మోటారు వాహనముల తనిఖీ అధికారి టీ. క్రాంతి కుమార్ తెలిపారు. అంతర్రాష్ట్రంగా ప్రయాణించే వాహనాలు తప్పనిసరిగా సంబంధిత రాష్ట్ర రోడ్డు పన్నులు, అనుమతులు కలిగి ఉండాలని ఆయన సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు. రికార్డులు సరిగా లేకపోతే తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## ఉపాధ్యాయులకు క్రికెట్ కిట్ అందజేసిన బిసి రాజారెడ్డి



**నంద్యాల డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** ఉపాధ్యాయ క్రీడా పోటీల్లో పాల్గొంటున్న ఉపాధ్యాయుల కోసం బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి క్రికెట్ కిట్టును ఉచితంగా అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మండల, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయి విభాగాల్లో ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు, ఉపాధ్యాయనీలకు త్రోబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న బనగానపల్లె మండలం ఉపాధ్యాయుల కోసం బిసి రాజారెడ్డి సొంత డబ్బులతో క్రికెట్ కిట్ కొనుగోలు చేసి వారికి ఉచితంగా అందజేశారు. బనగానపల్లె టీం మండల స్థాయిలో విజయం సాధించి డివిజన్ స్థాయి పోటీలో పాల్గొననున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. క్రికెట్ కిట్ అందజేసిన బిసి రాజారెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


## హుండీ లెక్కింపు.....


37 లక్షల 66 వేల రూపాయల నగదు....




**బేతంచర్ల డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్) :** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారాల వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానం నందు మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపు ఆలయ ఉప కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు, దేవదాయ శాఖ పర్యవేక్షణ అధికారి వి జనార్ధన్ ఆధ్వర్యంలో ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపులో నగదు 37 లక్షల 66 వేల, 502 రూపాయలు. బంగారం ఒక గ్రాము 20 మిల్లీ గ్రాములు, వెండి 660 గ్రాముల 10 మిల్లి గ్రాములు మరియు అన్నదాన కార్యక్రమం హుండీకి 46, 902 నగదు వచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్ ఏం రామాంజనేయులు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో డోను మదిలేటి స్వామి సొసైటీ సభ్యులు, బేతంచర్ల పట్టణానికి చెందిన బాలాజీ సేవా సమితి సభ్యులు మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లీచీ ఇలా తిన్నారంటే అసలుకే ఎసరు ఖాయం..! ఖాళీ కడుపుతో అస్సలొద్దు..







అందరికీ ఇష్టమైన వేసవి పండు లిచీ. తియ్యగా, జ్యూసీగా ఉండే ఈ పండు దాదాపు అందరికీ ఇష్టమైనదే. అందుకే లిచీకి డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది. లిచీ తినడానికి మాత్రమే మంచిది కాదు. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ లిచీ ప్రయోజనాలు దానిని ఎప్పుడు, ఎలా తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది.. అందరికీ ఇష్టమైన వేసవి పండు లిచీ. తియ్యగా, జ్యూసీగా ఉండే ఈ పండు దాదాపు అందరికీ ఇష్టమైనదే. అందుకే లిచీకి డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది. లిచీ తినడానికి మాత్రమే మంచిది కాదు. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ లిచీ ప్రయోజనాలు దానిని ఎప్పుడు, ఎలా తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది. అందరికీ ఇష్టమైన వేసవి పండు లిచీ. తియ్యగా, జ్యూసీగా ఉండే ఈ పండు దాదాపు అందరికీ ఇష్టమైనదే. అందుకే లిచీకి డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది. లిచీ తినడానికి మాత్రమే మంచిది కాదు. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ లిచీ ప్రయోజనాలు దానిని ఎప్పుడు, ఎలా తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది.

1 / 5

లిచీలో 82 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని తినడం వల్ల ఆరోగ్యానికి, చర్మానికి కూడా అనేక ప్రయోజనకరంగా ఉంటుంది. లిచీలో మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, ప్రోటీన్, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. లిచీలో 82 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని తినడం వల్ల ఆరోగ్యానికి, చర్మానికి కూడా అనేక ప్రయోజనకరంగా ఉంటుంది. లిచీలో మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, ప్రోటీన్, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

2 / 5



లిచీ తినడం వల్ల చర్మం మెరుపు సంతరించుకుంటుంది. ఇది చర్మానికి కూడా మేలు చేసే ముఖ్యమైన పోషకాలను కలిగి ఉంటుంది. అయితే దీనిని సరైన సమయంలో తీసుకుంటేనే ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. లేకపోతే అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. లిచీ తినడం వల్ల చర్మం మెరుపు సంతరించుకుంటుంది. ఇది చర్మానికి కూడా మేలు చేసే ముఖ్యమైన పోషకాలను కలిగి ఉంటుంది. అయితే దీనిని సరైన సమయంలో తీసుకుంటేనే ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. లేకపోతే అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.

3 / 5

చాలా మంది ఖాళీ కడుపుతో లిచీ తింటారు. కానీ ఖాళీ కడుపుతో తినడం వల్ల శరీరానికి పూర్తి పోషకాలు లభించవు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. లిచీని అల్పాహారం తర్వాత 1 గంట లేదా భోజనానికి 1-2 గంటల ముందు తినాలి. ఇలా లిచీ తినడం వల్ల కలిగే ప్రయోజనాలను రెట్టింపు చేస్తుంది. ఇది ఆరోగ్యంపై ఎటువంటి ప్రతికూల ప్రభావాలను చూపదు. చాలా మంది ఖాళీ కడుపుతో లిచీ తింటారు. కానీ ఖాళీ కడుపుతో తినడం వల్ల శరీరానికి పూర్తి పోషకాలు లభించవు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. లిచీని అల్పాహారం తర్వాత 1 గంట లేదా భోజనానికి 1-2 గంటల ముందు తినాలి. ఇలా లిచీ తినడం వల్ల కలిగే ప్రయోజనాలను రెట్టింపు చేస్తుంది. ఇది ఆరోగ్యంపై ఎటువంటి ప్రతికూల ప్రభావాలను చూపదు.

4 / 5

లీచీలు తీపిగా, జ్యూసీగా, ఎరుపు రంగులో భలే రుచికరంగా ఉంటాయి. అందుకే కొంతమంది ఒకేసారి ఎక్కువ లీచీలను తింటారు. కానీ ఆ తర్వాత మలబద్ధకం, ఆమ్లత్వం, అజీర్ణం వంటి కడుపు సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. అందువల్ల రోజుకు 10-15 లిచీల కంటే ఎక్కువ తినకూడదు. లీచీలు తీపిగా, జ్యూసీగా, ఎరుపు రంగులో భలే రుచికరంగా ఉంటాయి. అందుకే కొంతమంది ఒకేసారి ఎక్కువ లీచీలను తింటారు. కానీ ఆ తర్వాత మలబద్ధకం, ఆమ్లత్వం, అజీర్ణం వంటి కడుపు సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. అందువల్ల రోజుకు 10-15 లిచీల కంటే ఎక్కువ తినకూడదు.

## నూతన పాలకవర్గాన్ని సన్మానించిన ప్రభుత్వ విప్....



**యాదగిరిగుట్ట డిసెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి సర్పంచుగా, ఉప సర్పంచ్ గాజుల దశరథ యాదవ్, ఇతర వార్డు సభ్యులను మంగళవారం నాడు యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య చాలు వాళ్ళతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశలను ఆచరణ రూపంలో చూపించి, ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, తాజా మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గ్యాదపాక దీప, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## ఆ ఊరంతా ఎస్సీ వార్డు మెంబర్లే...!

జనరల్ స్థానాల్లో కూడా వారిదే విజయం

పాలకవర్గం మొత్తం ఒకే సామాజికవర్గం

నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్




**చండూరు మండలం డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామంలోని అన్ని వార్డు స్థానాల్లోనూ ఒకే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు గెలుపొందిన యాదృచ్ఛిక ఘటన అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. నల్లగొండ జిల్లా చండూరు మండలం దోనిపాముల గ్రామంలో 1696 మంది ఓటర్లు ఉన్నారు. గ్రామంలో 10 వార్డులు ఉండగా ఇటీవల జరిగిన మొదటి విడత స్థానిక ఎన్నికల్లో గ్రామంలో 1,2,3,5,10 వార్డులు ఎస్సీలకు రిజర్వు కాగా మిగతా 4, 6, 7, 8, 9 వార్డులు జనరల్ స్థానాలకు కేటాయించారు. ఎన్నికల్లో జనరల్ రిజర్వేషన్ స్థానాలైన 8, 9లలో బీసీలు ఎవ్వరూ పోటీ చేయకపోవటంతో అక్కడ ద కూడా కూడా ఎస్సీలే పోటీ చేసి గెలుపొందారు. 4, 6, 7 వార్డుల్లో బీసీలు పోటీ చేసినప్పటికీ వారు ఓటమిపాలైయ్యారు. దీంతో గ్రామ పంచాయితీ పాలకవర్గంలో ఒకే సామాజికవర్గానికి చెందిన వారు అన్ని వార్డు స్థానాల్లో గెలు పొందడంతో అరుదైన గుర్తింపు ఈ గ్రామానికి దక్కింది...

## కుష్టు వ్యాధిని ముందే గుర్తిస్తే నయం అవుతుంది...

వైద్యాధికారి మోసెస్ రాజ్....



**రాజపేట డిసెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** కుష్టు వ్యాధిని ముందే గుర్తిస్తే నయం అవుతుందని వైద్యాధికారి మోసెస్ రాజు అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో లెప్రసీ కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు,14 రోజుల సర్వేపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లెప్రసీ వ్యాధి కారణాలు, లక్షణాలు, వ్యాధి వ్యాప్తి విధానం, మస్తు గుర్తింపు చికిత్స విధానం, నివారణ చర్యలపై ఆయన వివరంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా చర్మంపై మచ్చలు, స్పర్శ లేని, నరాల ప్రభావం వంటి ప్రారంభం లక్షణాలను త్వరగా గుర్తించడం ఎంతో ముఖ్యం అని అన్నారు. లెప్పసి పూర్తిగా నయమయ్యే వ్యాధి అని చెప్పారు. సరణ సమయంలో చికిత్స తీసుకుంటే వికలాంగత నివారించవచ్చునని సూచించారు. సమాజంలో ఉన్న అపోహాలను తొలగించి, రోగుల పట్ల వివక్ష చూపకుండా సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ బీకు నాయక్, ప్రేమలత, విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు....

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసులో చామల ముందంజ...




**ఆలేరు డిసెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్ష పదవి రేసులో భువనగిరి ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి ముందంజలో ఉన్నారు. త్వరలో వెలువడనున్న టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్ష పదవికి మొత్తం నాలుగురిని భర్తీ చేసే దిశలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉందని విశ్వాసనీయ సమాచారం. ఈ పదవికి ఎస్సీ, ఎస్టి, ఓసి, మైనార్టీ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కలిగించే విధంగా నిర్ణయం జరిగిందని సమాచారం. ఓసి సామాజిక వర్గం నుండి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేరు దాదాపు ఖరారు అయినట్లు సమాచారం. అధిష్టానం నిర్ణయం ఏ విధంగా ఉంటుందో వేచి చూడాల్సిందే....

## పట్టపగలే దొంగతనం....



**మోటకొండూర్ డిసెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో మంగళవారం నాడు పట్టపగలే దొంగలు కలకలం సృష్టించారు. గ్రామానికి చెందిన టేకు చంద్రారెడ్డి ఇంట్లో ఎవ్వరూలేని సమయంలో తాళం విరాట్ కొట్టి, సీసీ కెమెరాలను ధ్వంసం చేసి, ఇంట్లో నగదు, బంగారాన్ని ఎత్తుకెళ్లారు. ఘటన విషయం తెలుసుకున్న ఎస్ఐ అశోక్, క్లూస్ టీం సహాయంతో నిందితులను పట్టుకునే పనిలో ఉన్నారు....

## సర్పంచ్ రామాంజనేయులు ను సన్మానించిన : బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి...!



**చండూరు మండలం డిసెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** చండూరు మండల కేంద్రంలో ఇటీవల జరిగిన మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికల్లో నల్గొండ జిల్లా చండూర్ మండలంలోని చామలపల్లి గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన బిజెపి చండూరు మండల అధ్యక్షులు శ్రీ ముదిగొండ రామాంజనేయులు సన్మానించిన బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీ డా౹౹ నాగం వర్షిత్ రెడ్డి...

## నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే ఐలయ్య...



**ఆలేరు డిసెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** డిసెంబర్ 11న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజీపేట గ్రామ సర్పంచుగా, ఉప సర్పంచ్ గా, వార్డు సభ్యులు ఎన్నికైన నూతన పాలకవర్గాన్ని మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559